http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 13 నవంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు


సెల్ : 80088 17828

# డీసీసీలకు మోక్షం?



## జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవులను ఏఐసీసీ త్వరలోనే ప్రకటించనుంది

- డీసీసీ పదవుల కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆశావహులకు ఒకటి, రెండు రోజుల్లో తీపి కబురు రానుంది.
- డీసీసీ పీఠాలకు సంబంధించి పార్టీ అధిష్ఠానం తుది కసరత్తు చేసినప్పటికి.. తెలంగాణలో జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక, ఇతర కారణాలతో ప్రకటన వాయిదా పడుతూ వస్తున్నది
- తెలంగాణలో జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక, ఇతర కారణాలతో ప్రకటన వాయిదా పడుతూ వస్తున్నది
- పీసీసీ అధ్యక్షుడిగా మహేష్‌కుమార్‌గౌడ్ బాధ్యతలు తీసుకుని 14 నెలలు పూర్తయింది. అయినా పాత కమిటీలతోనే నెట్టుకొస్తున్నారు.



హైదరాబాద్

జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవులను ఏఐసీసీ త్వరలోనే ప్రకటించ నుంది. డీసీసీ పదవుల కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆశావహులకు ఒకటి, రెండు రోజుల్లో తీపి కబురు రానుంది. డీసీసీ పీఠాలకు సంబంధించి పార్టీ అధిష్ఠానం తుది కసరత్తు చేసినప్పటికి.. తెలంగాణలో జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక, ఇతర కారణాలతో ప్రకటన వాయిదా పడుతూ వస్తున్నది.పీసీసీ అధ్యక్షుడిగా మహేష్‌కుమా ర్‌గౌడ్ బాధ్యతలు తీసుకుని 14 నెలలు పూర్తయింది. అయినా పాత కమిటీలతోనే నెట్టుకొస్తున్నారు. ఇక వాయిదా వేయకుండా జిల్లా కాంగ్రెస్ రథసారథులను ప్రకటించాలనే నిర్ణయానికి కాంగ్రెస్ అధిష్ఠానం వచ్చింది. పదవుల పంపకంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ తదితరులతోనూ పార్టీ అధిష్ఠానం పలుమార్లు చర్చించింది.ఆ తర్వాతనే ఫైనల్ జాబితాను రూపొందించినట్లుగా పార్టీ వర్గా లు చెబుతున్నాయి. అయితే గతంలో జిల్లా కు చెందిన ముఖ్య నాయకులు తమ అనుచరుల కోసం పైరవీలు చేసి.. పదవిని దక్కిం చుకునే వారు. కానీ, పార్టీ అధిష్ఠానం మా త్రం ఆ విధానానికి చెక్ పెట్టింది. ఎవరి ప్ర మేయం లేకుండానే పార్టీ కోసం కష్టపడే వారికి పదవులు ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చింది. అందుకు ఏఐసీసీనే నేరుగా రంగంలోకి దిగి గతంలోఎన్నడు లేని విధంగా పరిశీలకులను - మిగతా3లో



## శివసేన, ఎన్‌సీపీ పార్టీలు ఎవరివో తేల్చనున్న 'సుప్రీం'!

- తుది విచారణకు ముహూర్తం ఫిక్స్..!
- రెండు పార్టీల మధ్య ఎన్నికల గుర్తుల మధ్య వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే.
- రెండు కేసుల్లోని అంశాలను గుర్తించి.. రెండు కేసులను కలిపి విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది

# సీఎంతో ఎలాంటి గ్యాప్ లేదు

- బీసీలకు 42 శాతం చట్టబద్ధంగా చేయాలనుకున్నాం
- కానీ కేంద్రంలోని బీజేపీ అడుగడుగునా అడ్డు పడుతుంది
- క్యాబినెట్ విస్తరణ సీఎం, పార్టీ అధిష్టానం చూసుకుంటుంది
- పీసీసీ అధ్యక్షుడిగా చాలా సంతోషంగా ఉన్నా..
- నేను మంత్రి పదవి కావాలని ఎక్కడ ఆడగలేదు



హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతల ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో పాజిటివ్ వేవ్ కనిపిస్తుంది. మళ్లీ వచ్చేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని మహేష్ గౌడ్ అన్నారు. బీసీలకు 42 శాతం చట్టబద్ధంగా చేయాలనుకున్నాం. కానీ కేంద్రంలోని బీజేపీ అడుగడుగునా అడ్డు పడుతుంది. క్యాబినెట్ విస్తరణ సీఎం, పార్టీ అధిష్ఠానం చూసుకుంటుంది. పీసీసీ అధ్యక్షుడిగా చాలా సంతోషంగా ఉన్నా.. నేను మంత్రి పదవి కావాలని ఎక్కడ ఆడగలేదు. పార్టీలో నేను ఆర్గనైజషన్ నుంచి వచ్చాను. పార్టీ అప్పగించే బాధ్యతను నిర్వర్తిస్తాను. - మిగతా3లో



## మంత్రి కోమటిరెడ్డితో నాకు పంచాయితీ లేదు

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
- నల్లగొండలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు వాటిని తొలగించాయి
- మంత్రి కోమటి రెడ్డి తన పద్ధతి మార్చుకోవాలని
- జాగృతి కార్యకర్తలతో పెట్టుకున్న వారు ఎవరూ బాగుపడలేదు
- గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ పాలనలోనూ ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి

నల్గొండ

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో తనకు ఎటువంటి పంచాయితీ లేదని(విభేధాలు) తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. నల్లగొండలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు వాటిని తొలగించాయి.. ఇదేంటి అని ప్రశ్నిస్తే వారిని అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి కోమటి రెడ్డి తన పద్ధతి మార్చుకోవాలని సూచించారు. జాగృతి కార్యకర్తలతో పెట్టుకున్న వారు ఎవరూ బాగుపడ లేదని ఈ సందర్భంగా కవిత ప్రభుత్వాన్ని - మిగతా3లో



## 26/11 నుంచి 10/11 పేలుళ్ల వరకూ మసూద్ అజార్ కీలక పాత్ర

- భారత్‌లో పలు ఉగ్రదాడులతో ప్రమేయం ఉన్న అజార్‌ను ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అంతర్జాతీయ ఉగ్రవాదిగా గుర్తించింది
- ఐఎస్ఐ నిధులతో ఉగ్రవాదాన్ని నడిపిస్తున్న అజార్‌కు 26/11 ముంబై దాడుల నుంచి తాజాగా ఢిల్లీ బ్లాస్ట్ వరకూ ప్రమేయం ఉందని నిఘా సంస్థలు బలంగా నమ్ముతున్నాయి.

### ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయొచ్చేమో కానీ...

## మన ఆత్మలను కదిలించలేదు

- ఢిల్లీ పేలుడుపై ఇజ్రాయెల్ ప్రధాని వ్యాఖ్యలు
- ఢిల్లీ కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందన
- ఉగ్రవాదం మన స్ఫైర్యాన్ని దెబ్బతీయలేదని వ్యాఖ్య
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు ప్రకటించిన ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి



# శివసేన, ఎన్‌సీపీ పార్టీలు ఎవరివో తేల్చనున్న 'సుప్రీం'!

మహారాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తున్న రెండు కీలక ప్రశ్నలకు త్వరలోనే సమాధానం లభించనున్నది. రెండు ప్రధాన పార్టీలైన శివసేన, ఎన్‌సీపీ పార్టీ నేతల మధ్య విభేదాలతో రెండువర్గాలుగా చీలిపోయిన విషయం తెలిసిందే. రెండు పార్టీల మధ్య ఎన్నికల గుర్తుల మధ్య వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే, ఈ అంశంలో సుప్రీంకోర్టు జనవరి 21న తుది విచారణ జరుపనున్నది. ఏక్‌నాథ్ షిండే వర్గాన్ని శివసేనగా గుర్తించి.. విల్లు, బాణం ఎన్నికల గుర్తులను ఈసీ కేటాయించడాన్ని సవాల్ చేస్తూ శివసేన సుప్రీం కోర్టును ఆశ్రయించింది. బుధవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం తుది విచారణను వాయిదా వేసింది.

ఎన్‌సీపీ (అజిత్ పవార్)కి ఈసీ గడియారం గుర్తును కేటాయించడాన్ని ఎన్‌సీపీ (శరద్ పవార్) దాఖలు చేసిన పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకరించింది. రెండు కేసుల్లోని అంశాలను గుర్తించి.. రెండు కేసులను కలిపి విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ కేసులో వచ్చే ఏడాది జనవరి 21న విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. అవసరమైతే జనవరి 22న విచారణ కొనసాగించేందుకు వీలుగా.. మరుసటి రోజు ఇతర అత్యవసర అంశాలపై జాబితా చేయొద్దని జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు. శివసేన సీనియర్ తరఫున అభిషేక్ మను సింఘ్వి, దేవదత్ కామత్ హాజరయ్యారు. మరో వైపు సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గి, ఎన్‌కే కౌల్ హాజరయ్యారు.

పార్టీ పేరు, గుర్తును ఏక్‌నాథ్ షిండే వర్గానికి కేటాయించాలనే ఈసీ నిర్ణయాన్ని శివసేన (యూబీటీ) విమర్శించింది.





2022లో శివసేనలో రాజకీయ సంక్షోభం తర్వాత.. ఫిబ్రవరి 2023లో షిండే నేతృత్వంలోని వర్గానికి అనుకూలంగా ఎన్నికల కమిషన్ తన ఉత్తర్వును జారీ చేసింది. పార్టీలో మెజారిటీని నిర్ణయించడానికి కేంద్ర ఎన్నికల కమిషన్ విఫలమైందని.. ఎన్నికైన ఎమ్మెల్యేల్లో షిండే వర్గం బలం ఎక్కువగా ఉన్నట్లు అంచనా వేసిందని ఉద్ధవ్ థాకరే వర్గం వాదించింది. ఈ విషయం పెండింగ్‌లో ఉండగా శివసేన (%ఖదీ%), బర్నింగ్ టార్చ్ గుర్తును ఉపయోగించాలని ఉద్ధవ్ థాకరే వర్గానికి సుప్రీంకోర్టు సూచించింది. అలాగే, శరద్ పవార్ వర్గం సైతం 2024లో అజిత్ పవార్‌కు గడియారం గుర్తును కేటాయించాలనే ఈసీ నిర్ణయాన్ని శరద్ పవార్ వర్గం సవాల్ చేసింది. సుప్రీం కోర్టు శరద్ పవార్ వర్గానికి ట్రంపెట్ గుర్తును కేటాయిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# 26/11 నుంచి 10/11 పేలుళ్ల వరకూ మసూద్ అజార్ కీలక పాత్ర

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద నవంబర్ 10న జరిగిన బాంబు పేలుడు ఘటనతో యావద్దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ దాడి వెనుక పాక్ ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్టు వెల్లడవుతుండటంతో మరోసారి జైషే ఉగ్రవాది మసూద్ అజార్ పేరు తెరపైకి వచ్చింది. భారత్‌లో పలు ఉగ్రదాడులతో ప్రమేయం ఉన్న అజార్‌ను ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అంతర్జాతీయ ఉగ్రవాదిగా గుర్తించింది. ఐఎస్ఐ నిధులతో ఉగ్రవాదాన్ని నడిపిస్తున్న అజార్‌కు 26/11 ముంబై దాడుల నుంచి తాజాగా ఢిల్లీ బ్లాస్ట్ వరకూ ప్రమేయం ఉందని నిఘా సంస్థలు బలంగా నమ్ముతున్నాయి. పాక్ గడ్డపై అజార్ లేడని ఆ దేశం బుకాయిస్తున్నప్పటికీ ఇస్లామాబాద్ అండదండలతో అతను స్వేచ్ఛగా పాక్ గడ్డపై తిరుగుతుండటం జగద్విదితం. ఇప్పుడు ఎర్రకోట వద్ద జరిగిన 10/11 బ్లాస్ట్‌లో ఆయన ప్రమేయంపై మరోసారి అనుమానాలు బలపడుతున్నాయి. హుండాయ్ ఐ20 కారులో నవంబర్ 10న జరిగిన పేలుడులో మృతుల సంఖ్య 12కు చేరింది. ఈ దారుణ ఘటన వెనుక జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్టు ఆధారాలు వెలుగుచూస్తున్నాయి.

**ఎవరీ మసూద్ అజార్**

మసూద్ అజార్ (56) పాక్ జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ వ్యవస్థాపకుడు. ఇండియాలో అనేక ఉగ్రదాడులకు జైషే పాల్పడింది. అజార్‌ను భారత ఏజెన్సీలు గతంలో పట్టుకున్నప్పటికీ ఎయిర్ ఇండియా ఐసీ814 హైజాకింగ్ తరువాత అతన్ని విడిచిపెట్టారు. 1999 డిసెంబర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు ఢిల్లీ నుంచి ఖాట్మండు వెళ్తున్న ఐసీ814 విమానాన్ని హైజాక్ చేసి అమృత్‌సర్, లాహోర్, దుబాయ్ మీదుగా అఫ్ఘనిస్థాన్‌లోని కాందహార్‌కు మళ్లించారు. బందీల విడుదలకు ప్రతిగా అజార్, మరో ఇద్దరు ఉగ్రవాదులను ఇండియా విడిచిపెట్టింది. ఆ తర్వాతే 1999-2000లో జైషే మహ్మద్ సంస్థను అజార్ స్థాపించాడు. పాకిస్థాన్ నుంచి ఈ ఉగ్రసంస్థ కార్యకలాపాలు సాగిస్తోంది. 2001లో పార్లమెంటుపై దాడి, 2008 ముంబై దాడులు, 2016లో పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై దాడి, 2019



పుల్వామా దాడిలో మసూద్ అజార్ ప్రమేయం ఉంది. తాజాగా ఢిల్లీ పేలుళ్ల ఘటనలో పలువురిని అరెస్టు చేయడంతో జైషే ప్రమేయం మరోసారి బయటకు వచ్చింది.

**ఆపరేషన్ సిందూర్**

పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మే 7న 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ విరుచుకుపడింది. ఈ దాడుల్లో 9 ఉగ్రవాద స్థావరాలు నేలమట్టం కాగా, 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ దాడిలో 10 మంది మసూద్ కుటుంబ సభ్యులు కూడా చనిపోయారు. ఆయన పెద్ద సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, ఆతని భార్య, మేనకోడలు, ఐదుగురు పిల్లలు ఇందులో ఉన్నారు. అజార్ మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు. తన కుటుంబసభ్యులు చనిపోయినందుకు తాను బాధపడటం లేదని, తాను కూడా వారితో చనిపోయి ఉంటే బాగుండేదని అజర్ అప్పట్లో వ్యాఖ్యానించాడు. ఆ తర్వాత పంజాబ్ ప్రావిన్స్‌లో జరిగిన ఒక ఇస్లామిక్ సెమినరీలో భారత్‌పై దాడులు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశాడు.

**మహిళా బ్రిగేడ్**

కాగా, జైషే ఉగ్రవాద సంస్థ కొత్తగా జమాత్ ఉల్-మోయినాత్ అనే మహిళా బ్రిగేడ్‌ను ఏర్పాటు చేసింది. మహిళలను ఇందులో రిక్రూట్ చేసుకుని ఉగ్రవాదంపై శిక్షణ ఇస్తోంది. గత నెలలో పుల్వామా దాడి మాస్టర్‌మైండ్ ఉమర్ ఫరూఖ్ భార్య అఫిరా బీబీ ఈ సంస్థ అడ్వయిజరీ కౌన్సిల్‌లో చేరింది. జైషే లింక్స్‌పై ఇటీవల ఫరీదాబాద్‌లో అరెస్టయిన మెడికల్ కాలేజీ డాక్టర్ షహీన్ సయీద్ ఇండియాలో జమాత్ ఉల్-మోయినాత్ యూనిట్ చీఫ్‌గా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది.

# ఆ మూడు గంటలు కారులో ఎందుకు ఉండిపోయాడంటే..

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో తవ్వే కొద్ది సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఎర్రకోట వద్దకు మధ్యాహ్నం 3.19 గంటలకు వచ్చిన కారు.. సాయంత్రం 6.28 గంటల వరకు అక్కడే పార్కింగ్ చేసి ఉంది. అంటే దాదాపు 3 గంటల పాటు కారు అక్కడే ఉంది. అయితే ఈ సమయంలో ఉమర్ మహమ్మద్ కారులోనే ఉన్నాడు. అతడు కారు దిగడం కానీ.. డోర్ ఓపెన్ చేయడం కానీ చేయలేదని సీసీ ఫుటేజ్ ద్వారా స్పష్టమవుతుంది. ఇక్కడ ఆసక్తికర విషయం ఏమిటంటే.. అతడు అంత సేపు కారులో ఎందుకు ఉండిపోయాడు? అక్కడే ఉండి పోయి.. ముందుగా అనుకున్న ప్లాన్‌ను అమలు చేయాలనుకున్నాడా? లేకుంటే మరో ఆలోచన చేస్తూ అంతసేపు అతడు అక్కడే ఉండిపోయాడా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శీతాకాలం కావడంతో సాయంత్రం వేళ.. ఎర్రకోట వద్దకు భారీగా ప్రజలు చేరుకుంటారు. అందుకే అతడు కారు వెనుక సీటులో డిటోనేటర్లు పెట్టుకుని ఎర్రకోటకు వచ్చాడు. కానీ సోమవారం ఎర్రకోటకు సెలవు. అక్కడికి వచ్చిన తర్వాత ఈ విషయాన్ని అతడు గుర్తించాడు. దీంతో కారును ఇక్కడే ఉంచాలా? లేకుంటే మరో ప్రాంతానికి వెళ్లాలా? అనే ఆలోచన ఉమర్ మహమ్మద్‌లో మొదలై ఉంటుందనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అలా అక్కడి నుంచి ఉమర్.. తన కారును నేతాజీ సుభాష్ మార్గ్ వైపునకు మళ్లించాడు. అలా కారు ఎర్రకోట మెట్రో స్టేషన్ సిగ్నల్ వద్దకు చేరుకుంది. కాసేపటికే ఉమర్ ప్రయాణిస్తున్న కారులో భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు దాటికి పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో 12 మంది మరణించారు. 20 మందికిపైగా గాయపడ్డారు.

**ఫరీదాబాద్ నుంచి రెడ్ ఫోర్ట్ వరకు ..**

ఈ బాంబు పేలుడు తర్వాత దాదాపు 600 మంది పోలీసులు రంగంలోకి దిగి.. ఈ కారు ప్రయాణించిన మార్గాన్ని ట్రాక్ చేశారు. అందుకోసం దాదాపు 1000 సీసీ టీవీ ఫుటేజ్‌లను



వారు పరిశీలించారు. ఆ క్రమంలో ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ యూనివర్సిటీ నుంచి సోమవారం ఉదయం హుండయి ఐ20 కారు బయలుదేరింది. అలా ఆ రోజు ఉదయం 8.13 గంటలకు హర్యానా - న్యూఢిల్లీ సరిహద్దుల్లోని భద్రాపూర్ టోల్ ప్లాజ్‌ను దాటింది. ఎర్రకోట పార్కింగ్ ప్రాంతానికి చేరుకునే క్రమంలో ఈ కారు.. మయూర్ విహార్, కన్నాట్ ప్లేస్ ప్రాంతాల మీదగా చేరుకుంది. అయితే పాత ఢిల్లీ సమీపంలోని అసఫ్ అలీ రోడ్డు వద్ద దాదాపు అరగంట పాటు కారును ఉమర్ నిలిపివేశాడు. ఆ సమయంలో సైతం అతడు కారులో ఒంటరిగానే ఉన్నాడు. అనంతరం తన కారును ఎక్కడ ఆపకుండా ఎర్రకోట వద్ద పార్కింగ్ ప్రాంతానికి చేరుకున్నట్లు సీసీ ఫుటేజ్‌లలో పోలీసులు గుర్తించారు.

**కన్నాట్ ప్లేస్‌ను లక్ష్యంగా చేసుకున్నాడా?**

ఉమర్ ఢిల్లీలోకి ప్రవేశించిన నాటి నుంచి అతడు పలు ప్రాంతాల మీదగా .. ఎర్రకోట వద్దకు చేరుకున్నాడు. అయితే అతడు తొలుత కన్నాట్ ప్లేస్‌ను లక్ష్యంగా చేసుకున్నాడా ? అని కూడా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా మయూర్ విహార్, అక్షరధామ్ దేవాలయం, కన్నాట్ ప్లేస్‌ల్లోని సీసీ ఫుటేజ్‌లను సైతం పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇక ఉదయం 8.00 గంటలకు ఉమర్ ఢిల్లీలోకి ప్రవేశించగా.. దాదాపు 11 గంటల తరువాత అంటే సాయంత్రం 6, 7 గంటల సమయంలో పేలుడు సంభవించింది. ఈ మధ్య సమయంలో అతడు ఏం చేశాడనే విషయాన్ని తెలుసుకోవడంపై పోలీసులు ఫోకస్ చేశారు. ఇక అతడి ఫోన్ గురించి పోలీసులు ఆరా తీయగా.. ఇక్కడా షాకింగ్ విషయాలు వెలుగు చూశాయి. ఉమర్ తన ఫోన్‌ను 10 రోజుల ముందే స్విచ్ ఆఫ్ చేసినట్లు గుర్తించారు. అంతేకాదు.. ఈ ఫోన్ కూడా అల్ ఫలాహ్ యూనివర్శిటీలో ఉన్నట్లు గుర్తించారు. అయితే ఉమర్ ఫోన్ లేకుండా ఎలా ఉన్నాడు. ఈ బాంబు దాడి వెనుక ఉన్న వారి ఆదేశాలు.. ఉమర్‌కు ఎలా అందాయి అనే కోణంలోనూ పోలీసులు విచారణ జరుపుతున్నారు. లేదంటే ఉమర్ వద్ద మరో ఫోన్ ఉందా? ఈ పేలుడులో ఆ ఫోన్ ధ్వంసమైందా? అని పోలీసులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఆ దిశగా సైతం దర్యాప్తు జరుపుతున్నారు.

## నిర్మలా సీతారామన్ సంతకం ఫోర్జరీ చేసి..

## 99లక్షల కాజేశారు

**పూణే:** హలో మేడం.. మేం 'డేటా ప్రొటెక్షన్ ఏజెన్సీ' నుంచి మాట్లాడుతున్నాం. మీరు ఆధార్‌కు లింక్ చేసిన ఫోన్ నంబర్ ద్వారా నిబంధనలకు విరుద్ధంగా ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. మిమ్మల్ని అరెస్ట్ చేస్తాం" అంటూ అరెస్టు వారెంట్ పంపించారు. లెటర్‌పై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంతకం ఉండటంతో బాధితురాలు నమ్మింది. ఆ తర్వాత ఫోన్ చేసిన వ్యక్తి రూ.99 లక్షలు అడిగాడు. భయంతో బాధితురాలు ఆ మొత్తాన్ని చెప్పిన బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేసింది. అనంతరం అదే నంబర్‌కు కాల్ చేయగా..ఫోన్‌లు స్విచ్ ఆఫ్ అయినట్లు గుర్తించింది. తాను మోసపోయినట్లు గ్రహించిన ఆమె వెంటనే పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సైబర్ నేరస్తులు ఇప్పుడు కొత్త పంథాను ఎంచుకున్నారు. ఓటీపీలు షేర్ చేయొద్దంటూ ప్రభుత్వం చేస్తున్న ప్రచారంతో ప్రజల్లో అవగాహన పెరగడంతో, సైబర్ మోసగాళ్లు నకిలీ అరెస్ట్ వారెంట్‌లు, అధికార ముద్రలు, ప్రముఖుల సంతకాలను ఉపయోగిస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. తాజా ఘటన అక్టోబర్ చివరి వారంలో పూణేలోని కొత్రుడ్ ప్రాంతంలో చోటుచేసుకుంది. బాధితురాలు ఎల్ఐసీ సంస్థలో ఉన్నతోద్యోగినిగా పనిచేసి ఇటీవల పదవీ విరమణ చేశారు. ఇంట్లో ఉంటున్న సమయంలో ఆమెకు ఫోన్ కాల్ వచ్చింది. 'డేటా ప్రొటెక్షన్ ఏజెన్సీ' నుంచి సీనియర్ అధికారినంటూ నిందితుడు పరిచయం చేసుకున్నాడు. ఆమె ఆధార్‌కు లింక్ చేసిన ఫోన్ నెంబర్‌తో అక్రమ లావాదేవీలకు ఉపయోగించినట్లు బెదిరించాడు.తర్వాత ఆమెను జార్జ్ మాథ్యూ అనే మరో వ్యక్తికి కనెక్ట్ చేసి, మనీలాండరింగ్ కేసులో ఆమె పేరు ఉందని చెప్పాడు. నిర్మలా సీతారామన్ నకిలీ సంతకంతో, అధికారిక ముద్ర, సీల్‌తో కూడిన అరెస్ట్ వారెంట్ పంపించారు. ఆమె వయస్సు కారణంగా మినహాయింపు ఇస్తున్నామని, విచారణ కోసం కెమెరా ముందు రావాలని సూచించారు. ధృవీకరణ కోసం కొంత నగదు బదిలీ చేయాలని చెప్పడంతో, ఆమె రూ.99 లక్షలు పంపించారు. చివరికి తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితురాల్ని పోలీసుల్ని ఆశ్రయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

## ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపు..

## మెయిల్ పంపిన దుండగులు

**ఢిల్లీ, కోల్‌కతా, తిరువనంతపురం నుంచి నడుస్తున్న విమానాశ్రయాల్లో బాంబు అమర్చినట్లు బెదిరింపులు**

**విమానాశ్రయ అధికారులను అలర్ట్ చేసిన అధికారులు**

**విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించిన అధికారులు**



ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. బుధవారం గురుగ్రామ్‌లోని ఇండిగో ప్రధాన కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తులు బాంబు బెదిరింపు మెయిళ్లు పంపించారు. దేశ రాజధాని ఢిల్లీ, కోల్‌కతా, తిరువనంతపురం నుంచి నడుస్తున్న పలు విమానాల్లో బాంబు అమర్చినట్లు బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన ఎయిర్‌లైన్స్ అధికారులు సంబంధిత విమానాశ్రయ అధికారులను అప్రమత్తం చేశారు. కోల్‌కతా నుంచి ముంబైకి వెళుతున్న ఇండిగో విమానంలో బాంబు పెట్టినట్లు బెదిరింపు రావడంతో, ఆ విమానంలోని 186 మంది ప్రయాణికులను కిందకు దించి, విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించారు. ఢిల్లీ, తిరువనంతపురం విమానాశ్రయాల్లో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. బాంబు స్క్వాడ్ బృందాలతో ఇండిగో విమానాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## ఉగ్రవాదం మన నగరాలపై

## దాడి చేయొచ్చేమో కానీ...

## మన ఆత్మలను కదిలించలేదు



దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కష్టకాలంలో భారత్‌కు, ప్రధాని నరేంద్ర మోదీకి తమ దేశం అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా నెతన్యాహు స్పందించారు. "ప్రియ మిత్రుడు నరేంద్ర మోదీకి, ధైర్యవంతులైన భారత ప్రజలకు.. నేను, నా భార్య సారా, ఇజ్రాయెల్ ప్రజల తరఫున బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. ఈ దుఃఖ సమయంలో ఇజ్రాయెల్ మీకు అండగా నిలుస్తుంది" అని వివరించారు. భారత్, ఇజ్రాయెల్ ప్రాచీన నాగరికతలకు నిదర్శనాలని, శాశ్వత సత్యాలపై నిలబడినవని ఆయన పేర్కొన్నారు. "ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయగలదేమో కానీ, మన ఆత్మలను ఎప్పటికీ కదిలించలేదు. మన దేశాల వెలుగు.. శత్రువుల చీకటిని మించి ప్రకాశిస్తుంది" అని నెతన్యాహు తన సందేశంలో ఉద్ఘాటించారు. ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ కూడా ఈ దాడిని ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ, ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌కు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లడానికి

## షరతు విధించిన షేక్ హసీనా

బంగ్లాదేశ్‌కు తిరిగి రావడానికి షేక్ హసీనా ఒక షరతు విధించారు. తాను స్వదేశానికి తిరిగి రావాలంటే బంగ్లాదేశ్‌లో అందరి భాగస్వామ్యంతో కూడిన ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని ఆమె అన్నారు. గత ఏడాది రిజర్వేషన్ల అల్లర్ల నేపథ్యంలో అక్కడి నుంచి వచ్చిన షేక్ హసీనా భారతదేశంలో ఒక గుర్తు తెలియని ప్రాంతంలో తలదాచు కుంటున్నారు. బంగ్లాలో అవామీ లీగ్ పార్టీపై నిషేధం ఎత్తివేసి, స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికలను నిర్వహించినప్పుడే తాను తిరిగి వెళతానని ఆమె స్పష్టం చేశారు. అటువంటి పరిస్థితులనే అక్కడి ప్రజలు కోరుకుంటున్నారని షేక్ హసీనా పేర్కొన్నారు. ప్రస్తుతం యూనస్ నేతృత్వంలో అధికారంలో ఉన్న తాత్కాలిక ప్రభుత్వం తీవ్రవాద శక్తులకు అధికారం ఇస్తూ భారత్‌తో ఆ దేశ సంబంధాలను ప్రమాదంలో పడేస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భారతదేశంతో బలమైన సంబంధాలు కొనసాగించామని, యూనస్ ప్రభుత్వం వచ్చాక మూర?త్వంతో వాటిని బలహీనపరుస్తున్నారని ఆమె విమర్శించారు. కష్టకాలంలో తనకు ఆశ్రయం కల్పించినందుకు భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, భారత ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# బ్లాక్‌మెయిల్ రాజకీయాలు!

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల సందర్భంగా తెలంగాణ నేతల వ్యాఖ్యలు చూస్తే రాజకీయాల్లో బ్లాక్‌మెయిలింగ్ ఎంత కీలకమైపోయిందో అర్థమవుతుంది. ఫీజు రీయంబర్స్‌మెంట్ విషయంలో కాలేజీలు ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానిస్తే.. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అసలు బ్లాక్‌మెయిలర్ సీఎం అని విమర్శించారు. హరీశ్ ఇంకో అడుగు ముందుకేసి సమాచార హక్కు చట్టాన్ని అడ్డుపెట్టుకుని రేవంత్ పారిశ్రామిక వేత్తలను, రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించేవారని ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షుడు కేటీఆర్‌లు హైదరాబాద్ అభివృద్ధికి అడ్డుపడుతూ బ్యాడ్ బ్రదర్స్‌గా మారారని రేవంత్ విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు దేశం, జనసేన, బీజేపీ కూటమి ఆయా వర్గాలను భయపెట్టేం దుకు ప్రయత్నిస్తూ తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవాన?్నంతా దీనికోసమే వాడేస్తున్నారు. చంద్రబాబు అనుంగు శిష్యుడిగా పేరొందిన రేవంత్ రెడ్డి కూడా అదే బాట పట్టినట్లు కనిపిస్తోంది. తెలంగాణలో ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం కాలేజీలు బంద్‌కు దిగాయి. ఒక రోజు బంద్ తర్వాత చర్చలు జరిగి కొంత పలించాయి. ఈలోగానే రేవంత్ మీడియాతో మాట్లాడుతూ ఆ కాలేజీలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామని చెప్పినా వినకుండా కాలేజీలను బంద్ చేసి బ్లాక్ మెయిల్ చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. రాజకీయ పార్టీల అండ చూసుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరుకోనని స్పష్టం చేశారు. కాలేజీల యాజమాన్యాలు జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్‌ను నష్టపరచేలా వ్యవహరిస్తున్నాయన్న అభిప్రాయంతో సీఎం అంత ఆగ్రహం వ్యక్తం చేసినట్లు అనిపిస్తుంది. అయితే ప్రభుత్వం వైపు ఉన్న లోపాలను కూడా సరి చేసుకుంటామని చెప్పి ఉండాల్సింది. ఈ క్రమంలో ఆయన చెప్పిన విషయాలు అందరిని ఆశ్చర్యపరిచాయి. ప్రభుత్వాలు ఇంత అధ్వాన్నంగా పని చేస్తున్నాయా అన్న భావన కలిగించాయి. విద్య సేవ మాత్రమే అని, వ్యాపారంలా చేస్తూ సహించేది లేదని ఆయన అన్నారు. వ్యాపార తెలివితేటలు చూపిస్తే చట్టప్రకారంగా ముందుకు వెళతానని కూడా రేవంత్ హెచ్చరించారు. భవనాలు, ల్యాబ్‌లు ఫ్యాకల్టీ, విద్యార్థులు ఉన్నారో, లేరో చూడడానికి విజిలెన్స్ అధికారులు వస్తారంటే ఎందుకు అంత ఉలిక్కి పడుతున్నారని ఆయన ప్రశ్నించారు. విద్యార్థుల నుంచి ఎంత మొత్తం డొనేషన్లు వసూలు చేస్తారో తమకు తెలుసునని, వచ్చేసారి డొనేషన్లు ఎలా వసూలు చేస్తారో చూస్తానని రేవంత్ అన్నారు. ఈ మాటలు వింటే ముఖ్యమంత్రే కాలేజీలను బెదిరిస్తున్నారన్న భావన కలగదా? కాలేజీల యాజమాన్యాలకు ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేసే శక్తి ఎంత ఉంటుందన్నది ఒక ప్రశ్న. సమయం చూసి ఆయా సంఘాల వారు ప్రభుత్వాలను బెదిరించేలా వ్యవహరించడం కొంత వాస్తవమే కావచ్చు. ఎన్నికల సమయంలో ఉద్యోగ సంఘాలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతుంటాయి. అవి నెరవేర్చకపోతే సమ్మెలు చేస్తామని కూడా హెచ్చరిస్తుంటాయి. అయితే కాలేజీల డిమాండ్ సహేతుకత ఉందో, లేదో చూడాలి. సుమారు 1200 కాలేజీలకు సుమారు రూ.3600 కోట్లు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. కొన్నాళ్ల క్రితం వీరి ఆందోళనలు స్పందించిన ఆర్థిక మంత్రి మల్లు భట్టి చర్చలు జరిపి రూ.300 కోట్లు విడుదలకు అంగీకరించారు. కానీ అందులో రూ.60 కోట్లు మాత్రమే విడుదలైనట్లు సమాచారం. దీంతో కాలేజీలు మళ్లీ బంద్ పిలుపు ఇచ్చాయి. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించలేదు. ఉప ఎన్నిక సమయంలో ఇది పెద్ద ఇష్యూగా చేయవచ్చని, ప్రభుత్వం దిగి వస్తుందని అనుకుని ఉండవచ్చు. తదుపరి మల్లు భట్టి వీరితో మళ్లీ చర్చలు జరిపి రూ. 900 కోట్లు విడుదల చేస్తామని చెప్పి రాజీపడ్డారు. ఈలోగానే రేవంత్ కాలేజీలపై తన ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. కాలేజీల యాజమాన్యాలపై ఆయన ఆరోపణలు చేసిన తీరులో ప్రభుత్వ బలహీనతలు కూడా బయటపడ్డాయి. కాలేజీలు తగిన మౌలిక సదుపాయాలు లేకుండానే కాలేజీలు నడుపుతున్నట్లు.. ఆ మేరకు ప్రభుత్వంలోని వారిని మేనేజ్ చేస్తున్నట్లు ఈ వ్యాఖ్యలు చెబుతున్నాయి. లేదా తమను డబ్బు అడగనంతవరకు ఎలాగోలా చేసుకునివ్వులే అని వదలివేసినట్లే కదా!దీనివల్ల విద్యా ప్రమాణాలు పడిపోయినా, విద్యార్థులకు సరైన బోధన జరగకపోయినా, ప్రభుత్వం రాజీ పడినట్లే కదా! అధికారులు తమ బాధ్యతలు నిర్వహించడం లేదని వెల్లడైనట్లే కదా! విద్య అన్నది సేవ అని, వ్యాపారం కాదని రేవంత్ చెప్పడం బాగానే ఉంది. కాని కాలేజీల నిర్వహణకు డబ్బులు అవసరం. రీయంబర్స్‌మెంట్ హామీలిచ్చిన రాజకీయ పార్టీలు దాన్ని నెరవేర్చకపోతే కాలేజీలు విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకునేందుకు ప్రయత్నిస్తాయి. లేదా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తాయి. కాలేజీలు డొనేషన్లు వసూలు చేస్తున్నాయని అన్నారు. వచ్చేసారి అలా జరగనివ్వబోమని కాలేజీలను రేవంత్ బెదిరిస్తున్నారా! అసలు డొనేషన్లు ఎలా వసూలు చేస్తున్నారు? వాటిలో రాజకీయ పార్టీల నేతలకు ఎంత మేర వాటాలు ఇస్తున్నారు? వాటిని నియంత్రించవలసిన ప్రభుత్వమే ఇలా మాట్లాడితే వ్యవస్థలో ఉన్న డొల్లతనం తెలిసిపోవడం లేదా?ప్రభుత్వం తన విధులను సక్రమంగా చేయడం లేదని అంగీకరించినట్లే అవుతుంది కదా!యాజమాన్యాల నేత ఆరోరా రమేష్ 12 కాలేజీలకు అనుమతి అడిగారని సీఎం వెల్లడించారు. వాటిని ఇవ్వనందునే బ్లాక్ మెయిల్‌కు దిగారని ఆయన ఆరోపించారు. ఒకవేళ ఆరోరా రమేష్ తప్పు చేస్తుంటే చర్య తీసుకోవల్సిన సీఎం ఇలా బేలగా మాట్లాడడం ఏమిటో తెలియదు. కాలేజీలను బంద్ పెట్టిన తర్వాత చర్చించడానికి ఏముంది అని రేవంత్ అన్నప్పటికి, మరో వైపు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి వీరితో సంప్రదింపులు జరిపి రాజీ కుదుర్చుకున్నారు. బహుశా రేవంత్ అనుమతితోనే ఇది జరిగి ఉంటుంది. ఈలోగానే ఆయన ఇన్ని మాటలు మాట్లాడితే పలచన అయ్యేది ఆయన ప్రభుత్వమే కదా!కొద్ది కాలం క్రితం ఏపీలో ఆరోగ్య శ్రీ బకాయిలు రూ.3000 కోట్లు రాబట్టుకునేందుకు నెట్వర్క్ ఆస్పత్రులు సమ్మె చేశాయి. ప్రభుత్వం ఆసుపత్రుల యజమానులను బెదిరించినట్టుగా వార్తలొచ్చాయి. చివరకు కొంతమేరకు నిధుల విడుదలతో సమ్మె విరమణ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కాలేజీల ఫీ రీయంబర్స్‌మెంట్ మొత్తం కూడా రూ.4000 కోట్ల వరకూ ఉంది. సకాలంలో చెల్లించకపోవడం వల్ల విద్యార్థులకు సర్టిఫికెట్లు అందడం లేదని మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. ఏపీలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించేవారిపై కేసులు పెడుతూ నిత్యం బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతోంది. తెలంగాణలో సైతం అదే మాదిరి ప్రభుత్వాన్ని నడపడానికి యత్నిస్తున్నట్లు కనిపిస్తుంది. ఏపీతో పోలిస్తే తెలంగాణలో పరిస్థితి కొంత బెటర్ అయినప్పటికీ, రేవంత్ వ్యాఖ్యల వల్ల ఎక్కువ నష్టం జరిగే అవకాశం ఉంది.ఇదే సందర్భంలో రేవంత్ మరికొన్ని విషయాలు చెప్పారు.ప్రభుత్వానికి నెలకు వచ్చే ఆదాయం రూ.18500 కోట్లు అని, ఇందులో వేతనాలు,పెన్షన్లకు రూ.6500 కోట్లు, కేసీఆర్ తెచ్చిన అప్పులకు వడ్డీతోసహా అసలు కట్టడానికి రూ.6500 కోట్లు పోతే మిగిలేది 5500 కోట్లేనని వెల్లడించారు. ఈ మొత్తంతోనే అభివృద్ధి కార్యక్రమాలు, ఫీజ్ రీయంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ తదితర స్కీములు అంటూ పెద్ద జాబితానే చదివి వీటిలో దేనిని ఆపాలో,దేనిని అమలు చేయాలో చెప్పాలని ఆర్.కృష్ణయ్య, మంద కృష్ణ మాదిగ చెప్పాలని అనడం వింతగా ఉంటుంది. ఇక్కడే కొన్ని ప్రశ్నలు వస్తాయి.ఎన్నికల సమయంలో ఇష్టం వచ్చినట్లు హామీలు ఇస్తామని ఎలా చెప్పగలిగారు?అప్పుడు ఆరు గ్యారంటీలు అని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో చెబితే, సూపర్ సిక్స్ అంటూ ఏపీలో తెలుగుదేశం,జనసేన కూటమి ఊదరగొట్టింది.వంద రోజుల్లో గ్యారంటీలను చట్టబద్ధం చేసి, అన్నిటిని అమలు చేసి చూపుతామని పిసిసి అధ్యక్షుడి హోదాలో ఆ రోజుల్లో ఎలా చెప్పారు?చంద్రబాబు అయితే తనకు సంపద సృష్టించడం తెలుసునని, తద్వారా సూపర్ సిక్స్ వాగ్దానాలు అమలు చేస్తానని ప్రచారం చేశారు.తీరా అధికారంలోకి వచ్చాక వీరిద్దరూ ఇప్పుడు ఆర్థిక కష్టాల గురించి ఏకరువు పెడుతున్నారు. కేసీఆర్ అప్పుల కుప్ప చేసేశారని రేవంత్ ఆరోపించడం వవల్ల ఉపయోగం ఏమి ఉంటుంది. అవన్ని తెలిసే ఆనాడు మాట్లాడారా?లేదా? చంద్రబాబు నాయుడు సైతం ఖజానా ఖాళీగా కనబడుస్తోందంటూ ప్రజల ముందు మాట్లాడుతున్నారు. రెండు రాష్ట్రాలలోను ప్రస్తుతం ప్రభుత్వం అప్పులు చేయడం లేదా? ఏపీలో రికార్డుస్థాయిలో అప్పులు చేశారే? ఎదుటివారిపై ఆరోపణలు చేయడానికి ముందు తాము ఏమి చేస్తున్నామో కూడా గమనించాలి కదా!అధికారంలోకి రావడానికి ముందేమో ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం, అధికారంలోకి వచ్చాక ఇలా వ్యవహరించడం చూస్తే దీనిని బ్లాక్ మెయిలింగ్ అని ప్రతిపక్షాలు విమర్శించవా?అందుకే రేవంత్ పై హరీశ్ రావు ఆరోపణలు గుప్పించారు. సమాచార హక్కు చట్టాన్ని వాడుకుని విపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ పరిశ్రమల వారిని, రియల్ ఎస్టేట్ వారిని బ్లాక్ మెయిల్ చేసేవారని, ఇప్పుడు ముఖ్యమంత్రిగా కాలేజీలు,తదితర వర్గాలను బెదిరిస్తున్నారని ఆరోపించారు. తమ బకాయిలు అడిగితే ఇలా బ్లాక్ మెయిల్ చేయడం ఏమిటి అని హరీశ్ ప్రశ్నించారు.కాగా జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ గెలిస్తే పథకాలు ఆగిపోతాయన్నట్టుగా రేవంత్ మాట్లాడడాన్ని కూడా బ్లాక్ మెయిలింగ్ అన్న ప్రచారం జరిగింది. రేవంత్ కూడా ఇలా ప్రసంగం చేసి ఉండాల్సింది కాదు. గతంలో నంద్యాల ఉప ఎన్నిక జరిగితే ఆనాడు కూడా సీఎంగా ఉన్న చంద్రబాబు తను వేసిన రోడ్లను వాడుకుంటూ తనకు ఎందుకు ఓటు వేయరని, తను ఇచ్చిన ఇల్లు, తను ఇచ్చిన బాత్ రూమ్ ఉపయోగించుకుంటున్నారని,కనుక తన పార్టీకే ఓటు వేయాలని ప్రజలను హెచ్చరించిన ఘట్టాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు.కాగా హైడ్రా పేరుతో ప్రజలను భయపెడుతున్నారని, కేటీఆర్ ఆరోపిస్తే, హైడ్రా ద్వారా ప్రజలకు మేలు చేస్తుంటే అబద్దాలు ప్రచారం చేస్తున్నారని రేవంత్ మండిపడ్డారు.ఏది ఏమైనా రాజకీయ పార్టీలు అధికారం కోసం ఎన్నికలకు ముందు ఒకరకంగాను, ఆ తర్వాత మరో రకంగాను వ్యవహరించడం మామూలు అయింది.ఈ పరిస్థితి ఇప్పటికిప్పుడు మారుతుందా అన్నది సందేహమే.

# ఓటింగ్‌కు దూరంగా జూబ్లీ ప్రజలు

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు ఎలాంటి ఉద్రిక్తతలు లేకుండా ప్రశాంతంగా ముగిసినట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఏ బూత్‌లో కూడా రీ పోలింగ్ లేకుండా పక్కా ఏర్పాట్లతో ప్రక్రియను అధికారులు పూర్తి చేశారని వెల్లడించింది. పలు ప్రాంతాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య కాసేపు వాగ్వాదాలు మినహా ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం లేకుండా పోలింగ్ ప్రక్రియ సాగింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు మినహా ఎక్కడా శ్రుతి మించిన ఘటనలు లేవు. కొన్న బూత్‌ల వద్ద కాంగ్రెస్ నేతల అతి ఉత్సాహం కేసులకు దారి తీసింది. ఉదయం నుంచి బూత్‌ల వద్దకు చేరుకున్న ఓటర్లు తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. 14వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఎన్నికల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. మధ్యాహ్నానికి విజేతపై క్లారిటీ రానుంది. ఎప్పటి మాదిరిగానే బస్తీల్లో జనం తప్ప భవంతుల్లో ఉన్న ఓటర్లు ఓటు వేసేందుకు ముందుకు రాలేదు. అందుకే మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తక్కువ పోలింగ్ శాతం నమోదు అయ్యింది. సాయంత్రం పోలింగ్ పూర్తి ముగిసే సమయానికి మొత్తం 48.24 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఇందులో పురుషులు 47.59 శాతం మంది వచ్చి ఓట్లు వేయగా, మహిళలు 48.95 శాతం వేశారు. గతంతో పోల్చుకుంటే ఇది చాలా తక్కువ, అయితే ఇందులో ఇంకో కోణం ఏంటంటే, గత రెండు ఎన్నికలతో పోల్చుకుంటే కాస్త బెటర్ అన్నమాట.2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ 47.58 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. అంతకు ముందు ఎన్నికలు అంటే 2018లో 45.61 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. తెలంగాణ వచ్చిన జరిగిన మొదటి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో భారీ స్థాయిలో పోలింగ్ నమోదు అయ్యింది. 2014లో 56.85 శాతం నమోదు అయ్యింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2009లో 52.80శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఈ ఏడాది తప్ప ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో మాగంటి గోపీనాథ్ గెలుస్తూ వచ్చారు. అయితే ఆయన అకాల మరణంతో ఇక్కడ ఇప్పుడుఉపఎన్నిక అనివార్యమైంది. ఆయన తరఫున భార్య సునీత పోటీ చేస్తున్నారు. ఆయనకు పోటీగా కాంగ్రెస్ తరఫున సునీల్ యాదవ్ ఉన్నారు. దీంతో విజయం ఎవరివైపు ఉందనే ఆసక్తి నెలకొంది. ఇక్కడ ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుతున్నప్పటికీ ప్రధాన పోటీ మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్



మధ్యే ఉంది. గతంలో ఇక్కడ నుంచి పోటీ చేసిన ఎంఐఎం ఈసారి పోటీలో లేదు. వారి మద్ధతు కాంగ్రెస్‌కు ఉన్నట్టు ఆ పార్టీ నేతలు చెప్పారు. ఇప్పుడు వారి ఓట్లు ఎటు పడ్డాయో అన్న ఉత్కంఠ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల్లో ఉంది. అందుకే కచ్చితంగా గెలుపు తమవైపు ఉందనే ధీమా ఎవరిలో లేదు. గెలుస్తున్నామని మీడియా ముందు చెబుతున్నా సన్నిహితులతో మాత్రం విజయంపై డైలమాలో ఉన్నట్టు చెప్పుకుంటున్నారు. అందుకే పోలింగ్ రోజుల ఆఖరి బ్యాలెట్ సురక్షితంగా ప్రాంతంలో ఉంచి లాక్ చేసే వరకు ఇరు పార్టీల నేతలు డేగకళ్లతో పరిస్థితులను గమనిస్తూ వచ్చారు. రోజుంతా ఇరు పార్టీల అభ్యర్థులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. అక్రమాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ నేతలు రెండుసార్లు ఫిర్యాదులు చేశారు. ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని, బీఆర్ఎస్ నేతలను బెదిరిస్తున్నారని బూత్‌ల్లోకి రానివ్వడం లేదని ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆగడాలు శ్రుతిమించిపోయాయని బీఆర్ఎస్ అభ్యర్థి సునీత ధర్నాకే దిగారు. మొత్తానికి ఆఖరి నిమిషం వరకు పోటాపోటీగా విజయం కోసం ఎవరి ప్రయత్నాలు వాళ్లు చేశారు.దీంతో విజయం ఎవరివైపు ఉందో అన్న ఉత్కంఠ మాత్రం 14 వరకు కొనసాగనుంది. ఒకసారి బ్యాలెట్ బాక్స్‌లు ఓపెన్ చేస్తే ఎవరి జాతకం ఏంటో తెలిపోనుంది. అంత వరకు ఎవరి ధీమా వాళ్లకు ఉంటోంది. మరోవైపు వివిధ సర్వేసంస్థలు ఈ ఎన్నికపై సర్వేలు నిర్వహించాయి. ఇందులో కొన్ని ఆయా పార్టీలకు మద్దుతుగా ఉన్నందున వాటి సర్వేలను నమ్మడానికి జనం సిద్ధంగా లేదు. అందుకే 14వ తేదీ ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. కొన్ని ప్రాముఖ్యం ఉన్న సర్వేలు ఒకట్రెండు కాంగ్రెస్ విజయానికి అవకాశాలు ఉన్నాయని చెబుతుంటే, మరికొన్ని బీఆర్ఎస్ విజయం ఖాయమనే విధంగా అంచనాలు వేస్తున్నాయి.

## సీఎంతో ఎలాంటి గ్యాప్ లేదు

-మొదటిపేజీ తరువాయి

నేను మంత్రి వర్గంలోకి వెళ్లాలని ఆరాటం పడటం లేదు. నాకు సీఎంతో పాటు మంత్రివర్గం మొత్తం పూర్తి సహకారం అందిస్తున్నారు. నాకు, సీఎంకు ఎలాంటి గ్యాప్ లేదు" అని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

## మంత్రి కోమటిరెడ్డితో నాకు పంచాయితీ లేదు

-మొదటిపేజీ తరువాయి

హెచ్చరించారు. నల్గొండలో నిర్వహించిన జాగృతి జనం బాట కార్యక్రమంలో కవిత పాల్గొన్నారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత.. 'నల్లగొండ జిల్లాకు కృష్ణా నది జలాలు గత 12 ఏళ్లలో పూర్తిస్థాయిలో అందాయో లేదో పాలకులు ఆలోచించుకోవాలన్నారు. నాగార్జునసాగర్‌కు కిలోమీటర్ దూరంలో ఉన్న నాలుగైదు మండలాలకు నీళ్లే అందడం లేదని నెల్లికల్లు లిఫ్ట్ పనులే అక్కడే ఆగిపోయాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ పాలనలోనూ ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని కవిత దుయ్యబట్టారు. జీజీహెచ్ మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవని ఐసీయూలో ఒక్కో బెడ్ పై ఇద్దరు పసికందులను పడుకోబెడుతున్నారని ప్రభుత్వ నిర్లక్ష వైఖరితో జిల్లా ప్రభుత్వాసుపత్రిలో దయనీయ పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. కనీసం ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్ మందు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ధాన్యం కొనుగోలు వేగంగా చేపట్టాలని 20 శాతం తేమ ఉన్నా పత్తిని కొనుగోలు చేయాలని రైతులను ఇబ్బందులు పెడుతోన్న నిబంధనలను వెంటనే సడలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## డీసీసీలకు మోక్షం

-మొదటిపేజీ తరువాయి

నియమించింది.ఏఐసీసీ పరిశీలకులను తమకు కేటాయించిన జిల్లాలలో పర్యటించి.. క్షేత్ర స్థాయి నుంచి అభిప్రాయలు సేకరించారు. అంతే కాకుండా డీసీసీ అధ్యక్ష పీఠం కోసం పోటీ పడే వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. డీసీసీ పదవుల కేటాయింపులో సామాజిక న్యాయం పాటించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, యువత, మహిళలకు 50 శాతానికి పైగా అవకాశం ఇవ్వాలని నిర్ణయంతో పాటు పార్టీలో దాదాపు ఐదేళ్లుగా పనిచేసి ఉండాలని నిబంధన కూడా పెట్టిన విషయం తెలిసిందే.వీటితో పాటు ప్రస్తుతం డీసీసీ అధ్యక్షులుగా కొనసాగుతున్న వారికి మళ్లీ అవకాశం ఇవ్వొద్దని నిర్ణయం తీసుకున్నారు. అయితే ఒకటి, రెండు చోట్ల ఎమ్మెల్యేలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవులు అప్పగించే అవకాశాలున్నట్లుగా తెలుస్తోంది. దీంతో చాలా మంది సీనియర్లు తమ కంటే తమకే పదవి వస్తుందనే ధీమాతో ఉన్నారు. ఇక వచ్చే ఎన్నికల్లో పార్టీ పరంగా డీసీసీ అధ్యక్షులే కీలకం కానున్నారు. ఏఐసీసీ అధ్యక్షులు నేరుగా డీసీసీ అధ్యక్షులతో మాట్లాడే అవకాశం ఉంది. అంతే కాకుండా పార్టీపరంగా తీసుకునే నిర్ణయాలు, చేపట్టిన కార్యక్రమాలు, పార్టీ పరిస్థితితో పాటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు డీసీసీ అధ్యక్షులే బీ ఫామ్‌లు ఇచ్చే అవకాశం ఉంది. దీంతో డీసీసీ అధ్యక్ష పదవి కోసం ఒక్కో జిల్లాలకు పదుల సంఖ్యలో పార్టీ పరిశీలకులకు దరఖాస్తులు చేసుకున్నారు.అయితే జిల్లాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు మాత్రం తమ, తమ అనుచరుల పేర్లను పరిశీలకులకు చెప్పి.. మద్దతుగా ఉండాలని క్షేత్రస్థాయిలోని పార్టీ నాయకులపై ఒత్తిడి తీసుకొచ్చారు. ఏఐసీసీ పరిశీలకులు వారికి కేటాయించిన జిల్లాలలో సమావేశాల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షినటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌తో సమావేశమై..జిల్లాల పర్యటన వివరాలను వివరించారు. క్షేత్ర స్థాయిలో పార్టీ పరంగా వచ్చిన పీడ్ బ్యాక్‌ను సీఎం రేవంత్‌రెడ్డి, మీనాక్షినటరాజన్, మహేష్‌కుమార్‌గౌడ్‌కు వివరించారు. అయితే ఏఐసీసీ పరిశీలకులు ఎవరి పేర్లను పార్టీ అధిష్ఠానానికి సిఫారసు చేశారనేది ఆసక్తిగా మారింది.

## పర్యాటక శాఖలో భారీగా ఉద్యోగాలు

**హైదరాబాద్ :** తెలంగాణ పర్యాటక రంగం చరిత్రలోనే తొలిసారిగా రూ. 13,819 కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించింది. ఈ నిధులు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా దేశీయ, అంతర్జాతీయ డెవలపర్ల నుంచి వచ్చాయి. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 17,960 మందికి పైగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. వికారాబాద్, బుద్ధవనం, సోమశిల వంటి ప్రాంతాల్లో ఎకో, అడ్వెంచర్ టూరిజం ప్రాజెక్టులతో పాటు, హైదరాబాద్‌లో ఒబెరాయ్, సెయింట్ రెజిస్ వంటి లగ్జరీ హోటళ్లు ఏర్పాటు కానున్నాయి.తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు పర్యాటక రంగంలో అంతర్జాతీయ గమ్యస్థానంగా రూపుదిద్దుకోబోతోంది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత టూరిజం రంగంలో ఇంత పెద్ద మొత్తంలో పెట్టుబడులు రావడం ఇదే మొదటిసారి. దేశీయ, అంతర్జాతీయ డెవలపర్ల నుంచి రూ. 13,819 కోట్ల భారీ పెట్టుబడులు ఆకర్షించినట్లు రాష్ట్ర పర్యాటక శాఖ ప్రకటించింది. ఈ పెట్టుబడుల ద్వారా 17,960 మందికి పైగా ఈ రంగంలో ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. తెలంగాణలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా పర్యాటక రంగ అభివృద్ధికి కొత్త బాటలు పడుతున్నాయి.ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టే 14 ప్రాజెక్టులకు గాను రూ. 7,081 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దీని ద్వారా సుమారు 8,920 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అలాగే.. పూర్తిగా ప్రైవేట్ భాగస్వామ్యంతో 17 ప్రాజెక్టులు చేపట్టేందుకు డెవలపర్లు ముందుకు రాగా.. రూ. 6,738 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 9,040 ఉద్యోగాలు కల్పించనున్నారు. హైదరాబాద్‌తో పాటు వికారాబాద్, నాగార్జున సాగర్, బుద్ధవనం, అమరగిరి, సోమశిల, అమ్రాబాద్ తదితర ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఈ పెట్టుబడులు కేంద్రీకృతమవుతున్నాయి.ఎకో, అడ్వెంచర్ టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నారు. ట్రెక్కింగ్, సఫారీ, ఫారెస్ట్ రిసార్టులు ఏర్పాటు కానున్నాయి. మేఘా ఇంజనీరింగ్ సంస్థ అనంతగిరి హిల్స్‌లో 81 ఎకరాల్లో రూ. 1,021 కోట్లతో లగ్జరీ 'లా వీ వెల్‌నెస్ రిట్రీట్'ను నిర్మిస్తున్నది. బుద్ధవనంలో వెడ్డింగ్, వెల్‌నెస్ సెంటర్లు అభివృద్ధి చేస్తున్నారు. మహాబోధి సొసైటీ, థైవాన్ ఫోగువాంగ్ షాన్ వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా ఇక్కడ బుద్ధిస్ట్ మిషనరీ మెడిటేషన్ సెంటర్‌లను ఏర్పాటు చేయనున్నాయి. కృష్ణా నది బ్యాక్‌వాటర్‌లోని సోమశిలను డెస్టినేషన్ వెడ్డింగ్స్ , అడ్వెంచర్ టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారు.రామోజీ గ్రూప్ రామోజీ ఫిల్మ్ సిటీలో 600 ఎకరాల్లో కొత్త టూరిజం ఆకర్షణల కోసం రూ. 2,000 కోట్లు పెట్టుబడి పెడుతున్నది. సినిమా పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ, మాస్టా స్టూడియోస్ రూ. 550 కోట్లతో 'బాహుబలి థీమ్ పార్క్‌ను' నిర్మించనున్నది. హైదరాబాద్ నగరం కూడా లగ్జరీ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ల హబ్‌గా మారుతోంది. ప్రెస్టీజ్ గ్రూప్ రాయదుర్గంలో ఒబెరాయ్‌తో 5-స్టార్ హోటల్ , బుద్వేల్‌లో సెయింట్ రెజిస్ హోటల్ వంటి అంతర్జాతీయ లగ్జరీ బ్రాండ్‌లతో ప్రాజెక్టులు చేపడుతున్నది. శంషాబాద్‌లో సిటాడెల్ హోటల్స్ రూ. 500 కోట్లతో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మిస్తుండగా.. నియోపోలీస్‌లో బ్రిగేడ్ గ్రూప్ ద్వారా ఇంటర్‌కాంటినెంటల్ హోటల్ రాబోతోంది. ఈ భారీ పెట్టుబడులతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరడమే కాకుండా.. రాష్ట్రం పర్యాటక రంగంలో ప్రపంచ పటంలో కీలక స్థానం సంపాదించనుంది

## భారీగా పెరిగిన ఎమ్మెల్యేల ఆస్తులు

ఒకప్పుడు ప్రజాసేవ చేసే వారంతా ఉదారంగా ఉండేవారు. నిరాడంబరమైన జీవితాన్ని గడిపేవారు.. వివాదాల జోలికి వెళ్లేవారు కాదు. సంపాదించుకోవాలి.. తరాలకు సరిపడా దాచుకోవాలి.. అడ్డగోలుగా దోచుకోవాలి అని అనుకునేవారు కాదు.. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ఏదైనా సరే.. ఏమైనా సరే.. దాచుకోవడం పెరిగిపోయింది. దోచుకోవడం ఒక స్థాయి దాటిపోయింది. పైగా వారసత్వ ఆస్తి లాగా రాజకీయాల్లోకి తమ కుటుంబ సభ్యులను తీసుకురావడం అధికమైపోయింది. దేశవ్యాప్తంగా ఈ పరిస్థితి ఉన్నప్పటికీ.. తెలుగు రాష్ట్రాల్లో అది అత్యంత తీవ్రంగా ఉంది.పలు రాష్ట్రాల ఎమ్మెల్యేల ఆస్తులపై ఏడీఆర్ ఒక నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం ఎమ్మెల్యేల ఆస్తులు 11,323 కోట్లు అని తేలింది. ఇక ఇదే లెక్కన తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేల ఆస్తులు 4,637 కోట్లు ఉన్నట్టు తెలుస్తోంది.. ఇక దేశంలో అత్యధికంగా కర్ణాటక రాష్ట్రంలో ఎమ్మెల్యేలకు 14,179 కోట్ల ఆస్తులు ఉన్నట్టు తెలుస్తోంది. ఇక దేశంలో మొత్తం 119 మంది బిలియనీర్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇందులో కర్ణాటక రాష్ట్రం నుంచి 31 మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 27 మంది ఉన్నారు.మెజారిటీ ఎమ్మెల్యేలకు ఎక్కువగా మైనింగ్.. ఇతర వ్యాపారాలు ఉన్నాయి. చాలా మంది ఎమ్మెల్యేలు కాంట్రాక్టు సంస్థలను నిర్వహిస్తున్నారు.

## సంపాదకీయం

# అందరికీ నాణ్యమైన విద్య అందేనా!


సమాజంలో విద్య ప్రాధాన్యతను, ఆవశ్యకతను గుర్తించిన పేద, మధ్య తరగతి బడుగువర్గాలు తమ పిల్లలను చదువుకోసం పంపేక్రమం వేగవంత మయ్యే సమయానికి దేశవ్యాప్తంగా విద్యారంగంలో ప్రయోగాల క్రమం మొదలైంది. తొంభయ్యవ దశకంలో నూతన ఆర్థిక విధానాలు, సరళీకరణ విధానాలు ఊపందుకోవడంతో ఖండాంతర ఆర్థిక సహాయం, ప్రపంచ బ్యాంకు నిబంధనలతో 'ఆపరేషన్ బ్లాక్‌బోర్డు,' 'అందరికీ చదువు', 'అందరూ చదవాలి–అందరూ ఎదగాలి' లాంటి అందమైన నినాదాలతో ఆకర్షించింది. ఎపెప్, డిపెప్, యస్‌యస్‌ఎ, ఆర్‌యంయస్‌ఎ, లాంటి ప్రాజెక్టులతో పాలక వర్గాలు, ప్రభుత్వ విద్యను ప్రయోగాల పుట్టగా మార్చడమే కాక కేంద్ర బిందువైన ఉపాధ్యాయుడిని నిమిత్తమాత్రుడిని చేశాయి. ఈ పరిస్థితులు కార్పొరేట్ శక్తులకు మంచి అవకాశాన్ని కల్పించినట్లయింది. 'రేపు మీ పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు కావాలంటే మా పాఠశాలల్లో చేర్చండి' అంటూ ఊరిస్తూ మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి దాకా తమ పిల్లలను ప్రయివేటు బాటపట్టే పరిస్థితులు కల్పించారు. ఇక ఉన్నత వర్గాలకోసమైతే మొత్తం పాఠశాల భవనం ప్రాంగణం చలువ పందిళ్లు, ఎయిర్ కండిషన్డ్‌లతో 'స్టార్' 'గ్లోబల్' స్కూళ్లు వెలిసినవి. నేడు హైద్రాబాద్ నగరంలో 5వ తరగతి విద్యార్థికి సంవత్సరానికి 5 లక్షలు, 8వ తరగతి విద్యార్థికి 8.5 లక్షల చొప్పున వార్షిక ఫీజు వసూలు చేసే ప్రయివేటు స్కూళ్లు ఉన్నాయంటే నమ్మశక్యం కాకున్నా, నమ్మి తీరాల్సిందే! ఇక తక్కువ ఆదాయమున్న వర్గాలు సైతం అప్పు సప్పుతోన్కైనా చదివించుకోగలిగే స్కూళ్లను వెతుక్కో వడంతో ప్రయివేటు పాఠశాలలు లేని మండల కేంద్రాలు, ఓ మోస్తరు పెద్ద గ్రామ పంచాయతీలు వెతికినా దొరకని పరిస్థితిగా మారింది. ప్రభుత్వ పాఠశాలల్లో 2014–15లో 24.85 లక్షల విద్యార్థులుండగా, పదేండ్లలో ఆ సంఖ్య పదహారు లక్షలకు తగ్గింది. అదే ప్రయివేటులో 31.17 లక్షల నుండి 36.26 లక్షలకు పెరిగింది. ఇరుకు గదులు, అపార్ట్‌మెంట్‌లలోకి చేరిన పాఠశాలలు, పట్టణాల్లోనైతే గల్లీ గల్లీకో స్కూల్ చందంగా మారింది. ఇదే సందర్భంలో సబ్బండ వర్గాల ఆకాంక్షలతో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దకాలంపాటు కె.జి. నుంచి పి.జి. వరకు అందరికీ ఒకేవిధమైన విద్య నూతన ప్రభుత్వ లక్ష్యమంటూ గొప్పగా ఊరించి ఎంతటి నిర్లక్ష్యానికి గురైందో ఇది వరకే చాలాసార్లు చెప్పు కున్నాం. ఆ నిర్లక్ష్యం, పర్యవసానాలకు చికిత్స చేయడమే లక్ష్యంగా ఇచ్చిన హామీలను ప్రజలు విశ్వసించి నూతన ప్రభుత్వానికి అవకాశమిచ్చినారన్నది వాస్తవం. కానీ, నూతన ప్రభుత్వం వచ్చి రెండేండ్లవుతున్నా విద్యారంగం ఉదాసీనత నుండి ఇంకా బయట పడలేదు. సమాజాభివృద్ధికి విద్య మూల స్తంభంలాంటిదని చెపుతూనే అవసరమైన కనీస నిర్మాణాత్మక చర్యల విషయంలో కూడా నిర్లిప్త వైఖరి కొనసాగుతున్నది. విద్యారంగంలో సంస్కరణలకోసం రాష్ట్ర ప్రభుత్వం గతేడాది సెప్టెంబర్‌లో రిటైర్డ్ ఐఏయస్ అధికారి ఆకునూరి మురళి నేతృత్వంలో ప్రాథమిక స్థాయి నుండి విశ్వవిద్యాలయం స్థాయి వరకు నాణ్యమైన విద్య లక్ష్యంగా అవసరమైన సంస్కరణలతో ఒక సమగ్ర విధాన రూపకల్పనకోసం 'తెలంగాణ విద్యా కమిషన్' ఏర్పాటు చేయబడిరది. ఈ కమిషన్ ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు తదితర గ్రూపులతో విస్తృత చర్చల ద్వారా చేసిన అభిప్రాయసేకరణతో ఏప్రిల్ 2025లో ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈలోగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధమైంది. అద్దె భవనాల్లో ఉన్న అన్ని రకాల గురుకులాలకోసం ప్రభుత్వం స్వంత భవనాలను నిర్మించాలనే నిర్ణయం అవశ్యకమైనదైనా, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల విధివిధానాలకు సంబంధించి విద్యాశాఖకు పూర్తిస్థాయి స్పష్టత వచ్చినట్లు లేదు. 'నూతన జాతీయ విద్యావిధానం–2020ః నేపథ్యంలో "తెలంగాణ రైజింగ్–2047" లక్ష్యంగా తెలంగాణ విద్యారంగ నిర్దిష్ట అవసరాలు, ఆకాంక్షలకనుగుణంగా మార్గనిర్దేశానికి, రాష్ట్ర విద్యావిధాన' రూపకల్పనకంటూ ఆగస్టు చివరన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు కె. కేశవరావు చైర్మన్‌గా ఏడుగురు సభ్యులతో మరో కమిటీ నియమించబడింది. దీనికి మళ్లీ వర్కింగ్ కమిటీల పేరుతో రిటైర్డ్ ఉన్నతాధికారులు, విద్యా రంగ ప్రముఖులు, కన్వీనర్లుగా పదకొండు కమిటీలు ఏర్పాటు చేసింది. ఇవన్నీ విద్యావిధాన రూపకల్పన కోసం చేస్తున్న విస్తృత ప్రయత్నాలని పిస్తున్నా క్షేత్ర స్థాయి ఆచరణకు సంబంధించిన ప్రభావవంతమైన చర్యలేవీలేవు. ఉపాధ్యాయ నియామకాలు, బదిలీలు– పదోన్నతులు, పాఠశాలలకు ఉచిత విద్యుత్తు సరఫరా, పారిశుద్ధ్య పని సిబ్బంది కేటాయింపులు తప్ప రెండేండ్లలో విద్యారంగంలో మార్పులు శూన్యం. రెండు దశాబ్దాలుగా మండల, డివిజన్ స్థాయి పర్యవేక్షణాధికారుల పోస్టులు, దశాబ్దకాలంగా డిఈఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీనికి సంబంధించిన పని భారమంతా ఉపాధ్యాయులపైనే అదనంగా పడుతున్నది. మరి ఇది బడుగులు, అట్టడుగు వర్గాలు, బీదల చదువులపట్ల నిర్లక్ష్యం కాదా?ఈ నిర్లక్ష్యాన్నే మనాలి? చెప్పేమాటలు గొప్పగానే అనిపించినా వాస్తవ పరిస్థితులు ఉపాధ్యా యులు, విద్యాభిమా నులను అయో మయానికి, ఆందోళనకు గురిచేస్తున్నవి. ఈ సమస్యలకుతోడు బోధనాభ్యసన పరిస్థితులకు సంబంధించి కొత్తగా ఉపాధ్యా య వృత్తిలో చేరడం పట్ల నిరాసక్తత, ఉపాధ్యా యులుగా ఉన్నవారు వృత్తిని వదులుతున్నా రంటూ దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ వృత్తి పట్ల నిస్పహాయత, నిరాసక్తతపై ఈ మధ్య ప్రముఖ ఆంగ్ల దినపత్రికలో ప్రచురించబడ్డ ఎన్‌సిఈఆర్‌టి పూర్వ డైరెక్టర్ ప్రొ.కృష్ణ కుమార్‌గారి వ్యాఖ్యలు ప్రస్తుత పరిస్థితులకు సంబంధించి ప్రమాద ఘంటికలను మోగిస్తున్నది. ముఖ్యంగా వివిధ బోధనా కార్యక్రమాల పేరుతో అమలుచేస్తున్న ఎఫ్ఎల్‌యన్, తొలిమెట్టు, బేస్‌లైన్ పరీక్షలు, కొత్తగా ఫేసి యల్ రికగ్నిషన్ సర్వీసు (ఎఫ్‌ఆర్‌యస్)ల ద్వారా హాజరు నమోదు లాంటి వాటి మూలంగా బోధనా సమయం తగ్గిపోతుందనే భావన ఉపాధ్యాయులకు కలుగుతున్నది. దీనికితోడు నిరంతరం మళ్లీ మళ్లీ నివేదికలు పంపడం, ఫారాలు నింపడం, సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లాంటివి బోధన విద్యార్థిపై కేంద్రీకరణకు ఆటంకంగా మారడమే కాక సగటు ఉపాధ్యాయుడికి చికాకు కల్పించేవిగా మారుతున్న క్రమాన్ని మనం చూస్తున్నాం. కృష్ణకుమార్ మాటల్లో "బోధన స్థితిగతుల మూలంగా నిరాశతో తమ ఉద్యోగాన్ని వదిలివెళ్తున్నవారి మూలంగా ఒక నిశ్శబ్ద సంక్షోభాన్ని గమనించవచ్చు. రెండు దశాబ్దాల క్రితమే ఈ ధోరణి ప్రారంభమైనట్లు యునెస్కోసైతం గుర్తించినట్లు తమ అధికారిక జర్నల్‌లో ప్రచురించిన ప్రపంచ వ్యాప్త సర్వే స్థితిగతుల వివరాలను బట్టి తెలుస్తున్నది." ఈ పరిస్థితుల్లో పాఠశాల భవనాల నిర్మాణంతోపాటు క్షేత్రస్థాయి బోధనా స్థితిగతులు, ఉపాధ్యాయుల అందుబాటు, మార్గదర్శక పర్య వేక్షణ పరిస్థితులను చక్కదిద్దాలి. రాష్ట్రస్థాయి ఉన్నతాధి కారులుసైతం ఆఫీసులో దస్తావేజుల పరిశీలనకే సమయాన్ని కేటాయించడం కాకుండా క్షేత్రస్థాయి పర్యవేక్షణలో కనీసంగానైనా ఉండాలి. ఉపాధ్యాయు లను కేవలం సేవలందించే వారిగాకుండా భవిష్యత్ పౌరులకు నిర్దేశకులుగా విద్యారంగంలో వారి అభిప్రాయాలకవసరమైన ప్రాధాన్యతనీయాలి. 'బాసిజం' కాకుండా స్ఫూర్తిదాయకమైన మార్గదర్శ కత్వంతో చఉపాధ్యాయుని ఆత్మగౌరవాన్ని పెంచేందుకు విద్యార్థుల తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని పాదుకొల్పే చర్యలకు ఉపక్రమించాలి. కార్పొరేటు విద్యాసంస్థల ఫీజులు నియంత్రించాలి. సెలబస్, పరీక్షలు ఇత్యాది విషయాల్లో ఏకపక్ష స్వతంత్ర విధానాలకు చెక్‌పెట్టాలి. ప్రభుత్వాలు అధికారం కోసం అందమైన మాటలు, కమిటీలతో కాలయాపన మాని చిత్తశుద్ధితో విధానాల అమలుకు పూనుకోవాలి. మేధావుల హెచ్చరికలను పరిశీలించి చక్కదిద్దాలి. అప్పుడే అందరికీ సమానమైన, నాణ్యమైన విద్యనందించగలం.

# దయతో నిండిన హృదయం శాంతిమయ ప్రపంచానికి మార్గం

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం నవంబర్ 13న "ప్రపంచ దయ దినోత్సవం"ను జరుపుకుంటారు. ఈ రోజు మానవజాతి మధ్య ప్రేమ, సానుభూతి, కరుణ, పరస్పర గౌరవం వంటి విలువలను గుర్తు చేస్తూ, మానవతా స్ఫూర్తిని మరలా నూరిపోసే పుణ్యదినం. వేగంగా మారుతున్న ప్రపంచంలో మనిషి స్వార్థం, అసహనం, హింస వంటి ప్రవృత్తులకు లోనవుతున్న నేపథ్యంలో, ఈ దయ దినోత్సవం మానవ మనస్సును పునరుద్ధరించే స్మరణ దినంగా నిలుస్తుంది. దయ దినోత్సవ ఆవిర్భావానికి చరిత్రాత్మక నేపథ్యం ఉంది. 1997లో జపాన్ రాజధాని టోక్యోలో జరిగిన ప్రపంచ మానవతా సంస్థల సమావేశంలో "వరల్డ్ కైండ్నెస్ మూవ్‌మెంట్" అనే అంతర్జాతీయ సంఘం స్థాపించ బడింది. ఈ సంస్థలో అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, భారతదేశం, సింగపూర్, యుకె, ఫ్రాన్స్ వంటి 30కిపైగా దేశాల సామాజిక సంస్థలు సభ్యులయ్యాయి. 1998లో ఈ సంఘం ప్రతిపాదన మేరకు నవంబర్ 13ను 'వరల్డ్ కైండ్నెస్ డే' గా జరుపు కోవాలని నిర్ణయించింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ఈ దినాన్ని గుర్తుగా సేవా కార్యక్రమాలు, సాంఘిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దయ అంటే కేవలం సహాయం చేయడం మాత్రమే కాదు. ఇతరుల బాధను మన హృదయంలో అనుభూతి చెందడం, త్యాగానికి సిద్ధపడటం, మాటలతో ధైర్యం చెప్పడం కూడా దయలో భాగమే. చిన్న చిన్న దయా చర్యలు పెద్ద సామాజిక మార్పులకు కారణమవుతాయి. ఉదాహరణకు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి చేర్చడం, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం, వృద్ధాశ్రమాల్లో సేవ చేయడం, పాఠశాలలలో పేద పిల్లలకు పుస్తకాలు ఇవ్వడం ఇవన్నీ మనిషి మనసులో దయా విత్తనాలను నాటుతాయి. ప్రపంచ వ్యాప్తంగా జరిపిన సర్వేలు చెబుతున్నాయి దయా చర్యలు ఎక్కువగా ఉన్న సమాజాల్లో నేరాల శాతం తక్కువగా ఉంటుందని. 2023లో "వరల్డ్ హ్యాపినెస్ ఇండెక్స్"లో ఫిన్లాండ్, డెన్మార్క్, ఐస్లాండ్ వంటి దేశాలు ముందంజలో ఉండటానికి కారణం అక్కడ ప్రజల మధ్య పరస్పర దయా భావం అధికంగా ఉండటమేనని నిపుణులు అభిప్రాయ పడ్డారు. మరోవైపు, యుద్ధాలు, ద్వేష రాజకీయాలు, సామాజిక అసమానతలు పెరుగుతున్న దేశాల్లో దయా సంస్కారం క్షీణిస్తున్నదని ఐక్యరాజ్య సమితి 2024లో విడుదల చేసిన "గ్లోబల్ హ్యూమానిటీ రిపోర్ట్"లో స్పష్టం చేసింది. భారతీయ సంస్కృతిలో దయను అత్యున్నతమైన మానవ ధర్మంగా పరిగణించారు. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు దయను మానవతకు మూల సూత్రంగా ప్రతిపాదించాయి. మహా భారతంలో "అహింసా పరమో ధర్మః" అని వాక్యం, దయను సర్వోన్నత ధర్మంగా స్థాపించింది. బౌద్ధ ధర్మం "కరుణ" అనే సిద్ధాంతాన్ని ఆచరణలోకి తెచ్చింది. గౌతమ బుద్ధుడు "సర్వభూతేషు కరుణా" అని బోధించిన మాటలు నేటికీ ప్రామాణ్యాన్ని కోల్పోలేదు. జైనమతం "అనుకంప" అనే భావనను ప్రతిపాదించి, ప్రాణికి హాని చేయరాదని బోధించింది. సాహిత్యకారులు, తత్త్వవేత్తలు కూడా దయను మానవ జీవితానికి మూల స్తంభమని ప్రతిపాదించారు. తులసీదాసు "దయా ధర్మ కా మూల హై" అని చెప్పగా, మన తెలుగు సాహిత్యంలో వేమన, పోతులూరి వీరబ్రహ్మం, త్యాగరాజు కీర్తనల్లోనూ దయా సూత్రాలు ప్రతిధ్వనించాయి. భారత దేశంలో ప్రతి రాష్ట్రంలోనూ ఈ దినోత్సవం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. పాఠశాలల్లో విద్యార్థులలో సానుభూతి, సహానుభూతి విలువలను బోధించేందుకు ప్రత్యేక తరగతులు, చిత్ర ప్రదర్శనలు, సేవా శిబిరాలు జరుగు తున్నాయి. "రాండమ్ యాక్ట్ ఆఫ్ కైండ్నెస్" పేరుతో యువతలో యాదృచ్ఛిక దయా చర్యల ప్రాధాన్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఉదాహరణకు హైదరాబాద్ లోని కొన్ని విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం ఈ రోజున నిరాశ్రయులకు ఆహారం అందించే కార్యక్రమాలు చేపడుతున్నాయి. కొన్నిచోట్ల రక్తదాన శిబిరాలు, వృక్షారోపణలు కూడా నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్‌లు విస్తృతంగా ప్రచారం పొందుతున్నాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది ఈ రోజు తమ దయా చర్యలను పంచుకుం టూ ప్రపంచ మానవతకు స్ఫూర్తి నింపుతున్నారు. అమెరికా లోని 'ఖఱఅఅంఅవం ఖీశీబఅఙ్‌ఖశీఅ 2024లో విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా 120 దేశాల్లో ఈ దినోత్సవం గుర్తింపుతో కనీసం 25 మిలియన్ల మంది సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవలి కాలంలో యుద్ధాలు, జాత్యహంకారం, సాంకేతిక ఒంటరితనం పెరుగుతున్న నేపథ్యంలో దయ అనే మానవతా విలువ అత్యంత అవసరమైంది. మనిషి రోబోట్‌లా మారుతున్న ఈ యుగంలో మనసులో దయ అనే శక్తి ఉన్నంతకాలం మానవత్వం నిలుస్తుంది. కుటుంబంలో పెద్దవారిని గౌరవించడం, పిల్లలకు ప్రేమతో పాఠం చెప్పడం, పశువులను కాపాడడం, ప్రకృతిని సంరక్షించడం ౹ ఇవన్నీ దయ యొక్క వివిధ రూపాలు. ఈ దినోత్సవం మనకు గుర్తు చేసే ప్రధాన పాఠం మనలో దయ ఉంటేనే సమాజం శాంతియుతంగా ఉంటుంది. మనసులో ప్రేమ, చేతిలో దయ, చూపులో కరుణ ఉంటే ప్రపంచం స్వర్గంలా మారుతుంది. దయ కేవలం ఒక సద్గుణం కాదు, అది మానవజాతి ఉనికికి ఆధారం. ప్రతి మనిషి తన దైన జీవితంలో చిన్న దయా చర్యను ఆచరిస్తే సమాజం సుశీలంగా, సహనంతో, శాంతితో నిండిపోతుంది. అందుకే నవంబర్ 13 కేవలం ఒక తేదీ కాదు అది మనిషి మనసును మానవత్వం వైపు మలిచే సంస్కార దినం. దయతో నిండిన మనసే నిజమైన భక్తి, సేవే నిజమైన పూజ. మనం ఇతరుల కోసం ఒక క్షణం ఆగితే, ఒక హృదయం సంతోషిస్తే, అదే ప్రపంచ దయ దినోత్సవానికి సార్థకత.

# తెలంగాణ విప్లవ తేజం కాళోజీ

"ఏ భాష నీది ఏమి వేషమురా/ ఈ భాష ఈ వేషమెవరి కోసమురా/ ఆంగ్లమందున మాటలనగానే/ ఇంత కుల్కెదవెందుకు రా/ తెలుగు వాడివై తెలుగు రాదనుచు/ సిగ్గులేక ఇంక చెప్పుటెందుకురా అన్య భాషలు నేర్చి ఆంధ్రమ్ము రాదంచు, సకిలించు ఆంధ్రుడా చావ వెందుకురా,"!...పర భాషలపై మోజుతో మాతృ భాషను విస్మరించే వారిని కాళోజీ కంటే గొప్పగా హెచ్చరించిన వారెవరూ లేరనేది వాస్తవం. అందుకే ఆయన జయంతి 'తెలంగాణ భాషా దినోత్సవం' అయింది. ఎక్కడో మరాఠాల కుటుంబంలో పుట్టి, వరంగల్‌కు వచ్చి స్థిరపడి 'నాది బడి పలుకుల భాష కాదు.. పలుకు బడుల భాష.. నా మాతృభాష తెలుగు' అని ఎలుగెత్తిన పోరాట యోధుడు. భయం అనేది ఎరుగని కలం వీరుడు కాళోజీ. ఆయన తుపాకీ గుండ్లకు ఎదురు నిలిచాడు. ఎన్నో సార్లు నిజాం ప్రభుత్వం కాళోజీని వరంగల్లు నుంచి బహిష్కరించింది. "నా గురించి చెప్పు కోవాలంటే ఎక్కడ అన్యాయం జరిగినా ప్రతిఘటిస్తు వచ్చిన, అన్ని ఉద్యమాల్లో ధైర్యంగా పాల్గొన్న, ఎక్కడ అక్రమం జరిగినా దాన్ని ధిక్కరిస్తూ గేయమో, కథో రాసిన. నా గేయాలలో తొంభై ఐదు శాతం ఉద్యమాలపై రాసినవే. అవన్నీ గేయ రూపంలో ఉన్న స్టేటుమెంట్లే." అలాంటి కలం వీరుడిని జ్ఞాపకం చేసుకుని నివాళులు అర్పించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజీ (సెప్టెంబరు 9, 1914 - నవంబరు 13, 2002) "కాళోజీ నారాయణ రావు లేదా కాళోజీ లేదా కాళన్న" గా సుపరిచితులు. ఆయన తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడ బడతాడు. ఆయన రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. కవిత్వం రాసినా, హక్కులడిగినా, ఉద్యమం నడిపినా, ప్రజా వాణికి ప్రతిధ్వనిగా నిలిచాయన. మొత్తంగా తెలంగాణ జీవిత చలన శీలి కాళోజి. ఆజన్మాంతం తెలంగాణ ప్రజల అన్యాయాల గురించే తపించిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం ఎత్తాడు. ఆయన స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణా ఉద్యమ కారుడు. ఆయన 1992లో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ పొందాడు. ఆయన జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించింది. వరంగల్ లో నెలకొన్న వైద్య విద్యాలయానికి ఆయన పేరు పెట్టబడింది. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి...అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు. ఆయన 1914, సెప్టెంబరు 9 న (కర్ణాటక) రాష్ట్రం, బీజాపూర్ జిల్లా లోని రట్టిహళ్లి గ్రామంలో జన్మించాడు. తల్లి రమాబాయమ్మ, కన్నడిగుల ఆడ పడుచు. తండ్రి కాళోజీ రంగారావు మహారాష్ట్రీయుడు. కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయిత గా ప్రఖ్యాతి గాంచాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహ మాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం ఆయన గేయాల్లో రూపు కడతాయి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా కలం, గళం ఎత్తిన ఈ శతాబ్దపు మేటి కవి కాళన్న. బీజాపూర్ నుంచి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజీ కుటుంబం



మడికొండలో స్థిరపడింది. ప్రాథమిక విద్యానంతరం హైదరాబాదు పాతబస్తీలోని చౌమహల్ న్యాయ పాఠశాలలో కొంతకాలం చదివిన కాళోజీ, అటు తరువాత సిటీ కాలేజీలోనూ, హన్మకొండ లోని కాలేజియేట్ ఉన్నత పాఠశాల లోనూ చదువు కొనసాగించి మెట్రిక్యులేషను పూర్తిచేశాడు. 1939 లో హైదరాబాదు లో హైకోర్టుకు అనుబంధంగా ఉన్న న్యాయ కళాశాల నుంచి న్యాయ శాస్త్రంలో పట్టా పొందాడు. 1930 నుంచే కాళోజీ గ్రంథాలయ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25 సంవత్సరాల వయసులో జైలుశిక్ష అనుభవించాడు. నిజామాంధ్ర మహాసభ, హైదరాబాదు స్టేట్ కాంగ్రెసుతో కాళోజీ అనుబంధం విడదీయ రానిది. 1940 లో రుక్మిణీబాయితో వివాహం జరిగింది. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణా రావు, పి.వి.నరసింహారావు వంటి వారితో కలిసి కాళోజీ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి వరంగల్లులో గణపతి ఉత్సవాలు నిర్వహించాడు. తెలంగాణలో అక్షర జ్యోతిని వ్యాపింప జేయాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్తును స్థాపించిన ప్రముఖుల్లో కాళోజీ ఒకడు. రజాకార్ల దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ 1945 లో పరిషత్తు ద్వితీయ మహా సభలను దిగ్విజయంగా నిర్వహించడంలో కాళోజీ ప్రదర్శించిన చొరవ, ధైర్య సాహసాలను ఆయన అభిమానులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. వరంగల్ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి ప్రయత్నించి నందుకు ఆయనకు నగర బహిష్కరణ శిక్ష విధించారు. స్వరాజ్య సమరంలో పాల్గొని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు బహిష్కరణకు గురైనప్పుడు, వారిని నాగపూర్ విశ్వ విద్యాలయంలో చేర్పించి ఆదుకోవడంలో కాళోజీ పాత్ర అనన్యం. 1953 లో తెలంగాణ రచయితల సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు. 1958 లో ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసన మండలి సభ్యునిగా ఎన్నికై, 1958 నుండి 60 వరకు పనిచేసారు. రెండేళ్లు ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడిగా ఉన్నాడు. ఆయన "ఆంధ్ర సారస్వత పరిషత్" వ్యవస్థాపక సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీలో సభ్యుడు. ఆయన తెలంగాణ రచయితల సంఘం అధ్యకునిగా, 1957–61 కాలంలో గ్లోసరీ కమిటీ సభ్యునిగా ఉన్నారు. 1977లో సత్తుపల్లి (ఖమ్మం జిల్లా) నుండి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పై పోటీ చేశాడు, కానీ ఓడి పోయాడు. కాకతీయ విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయగా, భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించింది. 'హింస తప్పు, రాజ్యహింస మరీ తప్పు' అంటూ "సామాన్యుడే నా దేవుడు" అని ప్రకటించిన కాళోజీ 2002 నవంబరు 13 న తుదిశ్వాస విడిచాడు. ఆయన మరణా నంతరం ఆయన పార్థివ శరీరాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అంద జేసారు. 1992లో పద్మ విభూషణ్ – భారత రెండవ అత్యున్నత పురస్కారం 1972 లో తామ్రపత్ర పురస్కారంబీ 1968లో "జీవనగీత" రచనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే అనువాద పురస్కారం బూర్గుల రామకృష్ణా రావు మెమోరియల్ మొదటి పురస్కారంబీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే 1981లో సత్కారంబీ "ప్రజాకవి" బిరుదుబీ ఆంధ్ర ప్రదేశ్ లో అనేక సాహితీ సంఘాలచే సన్మానాలుబీ రామినేని ఫౌండేషన్ అవార్డుబీ గాడిచర్ల ఫౌండేషన్ అవార్డుబీ కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ వారు 1992 లో డాక్టరేట్‌బీ 1996లో సహృదయ సాహితీ విశాఖ వారి గురజాడ అవార్డుబీ 1996లో కళసాగర్ మద్రాస్ వారి విశిష్ట పురస్కారం పొందారు. ఆయన మరాఠీ, ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో పండితుడు. ఎన్నో ఇతర భాషా గ్రంథాలను తెలుగులో అనువదించాడు. 1943 లోనే ఆయన కథల్ని "కాళోజీ కథలు" పేరుతో అప్పట్లో హైదరాబాదులో ఆంధ్ర పబ్లిషింగ్ కంపెనీకి చెందిన అణా గ్రంథమాల సంస్థ తన పద్నాలుగో ప్రచురణగా ప్రచురించింది. ఆంధ్ర జనసంఘం, ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్ర మహాసభ, తెలంగాణ రచయితల సంఘం సంస్థల నిర్మాణలలో కాళోజి భాగం ఉంది. పాములపర్తి నరసింహారావు లాంటి ఎందరికో ఆయన సాహిత్యంలో, రాజకీయాల్లో మార్గదర్శనం చేశాడు. విశాలాంధ్ర సమస్యలు గమనించి ఆయన 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కలిశాడు. అన్ని సందర్భాలలో అసలుసిసలైన తెలంగాణ వాదిగా జీవించాడు. పర భాషా జ్ఞానాన్ని సంపాదించు కోవడం అవసరమే. కానీ, ఆ సాకుతో అమ్మ లాంటి మన భాషను నిర్లక్ష్యం చేయడం ఎంత తప్పు. నేటి తరం. తెలుగు పదాలనే మర్చిపోతోంది. ఈ పరిస్థితి పోవాలి. మన తేట తెలుగు భాషకు పూర్వ వైభవం రావాలి అని పరితపించాడు. తెలంగాణ పలుకు బడితో ప్రజల మాట, వ్యథలను ఆయన వ్యక్తం చేసిన తీరు అమోఘం. అందరికీ ఆదర్శప్రాయం.

# ప్రజల మనోభావాలను దెబ్బతీస్తే ఊరుకోము

**గుళ్ల కుల్చివేతల్లో కాంగ్రెస్ పార్టీ కి సంబంధం లేనప్పుడు నిర్మించడం ఎందుకో!**
**ఎమ్మెల్యే పూర్తి బాధ్యత వహించాలి**
**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఈ ప్రాంతంలోని 46మైసమ్మ అమ్మవారి వేల్పులమ్మ అమ్మవారి దేవాలయాలను కుల్చినోళ్లు తగిన మూల్యం చెల్లించక తప్పదని,అధికారం ఉందని ఇష్టమొచ్చినట్లు చేస్తే చూస్తూ ఊరుకోబోమని,పారిశ్రామిక ప్రాంతంలో మైసమ్మ దేవాలయం కుల్చిన విధ్వంసకరులురా ఖబర్దార్ అంటూ రామగుండం మాజీ శాసనసభ్యులు కోరు కంటి చందర్ తీవ్రంగా హెచ్చరించారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వారం రోజుల క్రితం 46 మైసమ్మ గుడులను కూల్చివేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రామగుండంలో ప్రజాస్వామ్యం ఉందాఅనిఆయనప్రశ్నించారు. ఈ ఊరు ప్రజలు మైసమ్మ తల్లిని మ్నెక్కే సంస్కృతి ఉందని అమ్మవారి అరాధించడం ఇక్కడి ప్రజలకు అనవాయుతిగా వస్తుందని అందుకు విరుద్ధంగా ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా గుళ్లను కుల్చడం అరాచకం అన్నారు. గుళ్ల కుల్చవేతతో ఈ ప్రాంత హిందుత్వవాదులు ప్రజ సంఘాలు బిఆర్ఎస్ పార్టీ జేఏసిగా ఎర్పాడి మున్సిపల్ కార్యాలయం ముట్టడి, రస్తారోకో కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు. కుల్చివేతలతో కాంగ్రెస్ పార్టీ కి సంబంధం లేనప్పుడు గుళ్ల నిర్మాణంఎందుకుచేస్తున్నరన్నారు. పారిశ్రామిక ప్రాంతాన్ని ఏం చేయాలనుకుంటున్నారు మాట్లాడితే కేసులు పెట్టడం ఎదురు తిరిగితే దాడులు చేయడం ఇక్కడ పరిపాటిగా మారిపోయింది అని. ఇక్కడి పోలీసు వ్యవస్థ ఎంచేస్తుందని,గుళ్లను కుల్చి వారం రోజులైనా కుల్చిన వారిపై చర్యలేవన్నారు. ఈ కుల్చివేతలు చేసింది సింగరేణా, కార్పొరేషన్ సిబ్బందా ప్రజలకు తెలుపాలన్నారు. రామగుండం ఎమ్మెల్యే ఈ ఘటనకు భాధ్యత తీసుకోవాలని బాధ్యలేనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చివేసిన 46 మైసమ్మ వెల్పులమ్మ గుళ్లను నిర్మాణం చేయాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మున్సిపల్ ఆఫీస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి చేస్తమని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపు ఐలయ్య యాదవ్, బోడ్డు రవీందర్, మెతుకు దేవరాజు, నూతి తిరుపతి, మేడి సదానందం, దొమ్మేటి వాసు, సట్టు శ్రీనివాస్, జక్కుల తిరుపతి, వెంకట స్వామి,కోడిరామకృష్ణ, చింటూ, కుమార్ నాయక్, అవునూరి వెంకటేష్, బచ్చల రాములు, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేరుకుపోయిన చెత్త కుప్పలు తొలగింపు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు జి ఎం కాలనీ జి డి కె వన్ ఇంక్ లైన్ మోరీ వద్ద పేరుకుపోయిన చెత్తను సింగరేణి పారిశుద్ధ్య విభాగం సిబ్బంది బుధవారం తొలగించారు. ఇటు క్వార్టర్లు అటు బొగ్గు గని ఉన్న ప్రాంతం కావడంతో సింగరేణి సంస్థ ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ జరుగుతున్నది. కొంతకాలంగా మోరీ వద్ద చెత్త కుప్పలు పేరుకు పోయి దుర్గంధం వ్యాపిస్తుందని ఫిర్యాదు రావడంతో వెంటనే సింగరేణి అధికారులకు సమాచారం ఇచ్చి పరిష్కరించాలని ఆమె నగరపాలకసంస్థఅధికారులను ఆదేశించారు.నగర పాలక సంస్థ అధికారులు సంబందిత సింగరేణి పారిశుద్ధ్య విభాగం సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు చెత్త కుప్పలను తొలగించారు. సింగరేణి కార్మికులతో పాటు జనగామ గ్రామానికి వెళ్ళే రహదారి కావడంతో నిత్యం రద్దీ గా ఉండే ప్రాంతంలో రాత్రి పూట చీకటి ఉండకుండా సింగరేణి ద్వారా వీధి దీపాలు ఏర్పాటు చేయించడానికి కూడా చర్యలుతీసు కోనున్నట్లు నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు.

## దస్తగిరి కుటుంబాన్ని పరమర్శించిన కోరుకంటి చందర్



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** ఇటివల అనారోగ్యంతో మృతి చెందిన గోదావరిఖని ప్రెస్ క్లబ్ బాయ్ దస్తగిరి కుటుంబాన్ని బుధవారం రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ పరమర్శించారు. 30 సంవత్సరాలుగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో బాయ్ గా దస్తగిరి పని చేస్తు ఇక్కడి రాజకీయ నాయకుల అందరితో అభిమానంతో మేలిగారని, చందర్ గుర్తుచేశారు. దస్తగిరి కుటుంబ సహాయ నిధికి చందర్ 10 వేల రూపాయలు అందజేశారు. చందర్ కు ప్రెస్ క్లబ్ కార్యవర్గం దన్యవాదలు తెలిపారు. నాయకులు నూతి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సోమయ్యకు ఘన నివాళులు

**ఆర్థిక సాయం అందజేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సోమయ్య మంగళవారం మృతి చెందాడు. దీంతో బుధవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, కల్వకుర్తి పురపాలక మాజీ చైర్మన్ ఎడమ సత్యం, వెల్దండ మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపి వెంకటయ్య గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, పోతేపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, వెల్దండ మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, మార్కెట్ మాజీ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్, తలకొండపల్లి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, వెల్దండ మండల టిఆర్ఎస్ నాయకులు జంగిలి ఆనంద్, కొండల్ యాదవ్, శ్రీను, అశోక్, ప్రభాకర్, యాదగిరి తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సోమయ్య మృతదేహానికి పూలమాలన్ని వేసి నివాళులర్పించారు. రూ .10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కల్వకుర్తి పురపాలక మాజీ చైర్మన్ ఎడమ సత్యం రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని సోమయ్య తల్లి కి అందజేశారు. సోమయ్య కుటుంబాన్నీ టిఆర్ఎస్ పార్టీ తరపున అన్ని విధాల ఆదుకుంటామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

## మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని పాత గ్రామ పంచాయతీ ఆవరణలో గతంలో గుర్తు తెలియని వ్యక్తులు గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగింది మహాత్మా గాంధీ విగ్రహాన్ని త్వరలో తిరిగి ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్, తెలిపారు. విగ్రహం ఉన్న స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఈ ప్రకటన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో, ఆర్యవైశ్య సంఘం జిల్ల నాయకులు జూలూరి రమేష్ బాబు, బచ్చు రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

## ఏఎంసీ డైరెక్టర్ రఫిక్ ను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**అగ్నిధార న్యూస్ కమన్పూర్ కమాన్ పూర్ :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్, మాజీ మండల కో ఆప్షన్ అబ్దుల్ రఫిక్ తండ్రి ఇటీవల మరణించగా బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ అన్వర్, కాంగ్రెస్ నాయకులు అంబీరు శ్రీనివాస్, మల్యాల తిరుపతి, సయ్యద్ ఇక్బాల్, కిషన్ రెడ్డి, గడప కృష్ణమూర్తి, ఆకుల ఓదెలు, దాసరి గట్టయ్య, తీగల రాజయ్య, అణవేన లక్ష్మీరాజ్యం, కుక్క రవి, అద్వాల చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్, మల్యాల మహేష్ గౌడ్, జంగిలి కనకయ్య, పంజా సాయిరాం గౌడ్, బోనాల సత్యం, సోప్పరి సంతోష్, చాట్ల గట్టయ్య, రాజ మహేందర్ తదితరులు ఉన్నారు.

# కల్వకుర్తిలో అత్య-పత్య క్రీడలు

**ఈనెల 14,15 తేదీలలో క్రీడలు నిర్వహిస్తున్నాం**
**అత్య-పత్య రాష్ట్ర కార్యదర్శి ముకేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తిలో అత్య-పత్య క్రీడలను మొట్టమొదటిసారిగా కల్వకుర్తిలో నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర కార్యదర్శి ముకేష్ తెలిపారు. 9వ అత్య-పత్య ఫెడరేషన్ కప్,రాష్ట్ర అత్య పత్య సంఘం, నాగర్ కర్నూల్ జిల్లా అత్యపత్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి ముకేష్ తెలిపారు. కల్వకుర్తిలో మొట్టమొదటిసారిగా గ్రామీణ ప్రాంతాల్లో అత్య-పత్య క్రీడలను ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే కల్వకుర్తి ప్రాంతానికి చెందిన అంజయ్య,ప్రసాద్, పరమేష్ ల సహకారం తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 14,15 తేదీలలో జరిగే క్రీడలకు రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ క్రీడలలో సూపర్ 8 రాష్ట్రాలు మాత్రమే పాల్గొంటారని అందులో తెలంగాణ రాష్ట్రం కూడా ఉందని తెలిపారు. అత్యపత్య క్రీడలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో బాగా ప్రాచుర్యం పొందిందని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు అంజయ్య ప్రసాద్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సోమయ్య మృతదేహానికి నివాళులు

**25000 ఆర్థిక సహాయం అందజేసిన వెల్దండ సింగల్ విండో ఛైర్మెన్ జూపల్లి భాస్కర్ రావు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సోమయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. వెల్దండ సింగల్ విండో ఛైర్మెన్ జూపల్లి భాస్కర్ రావు మాజీ వైస్ ఎంపీపి వెంకటయ్య గౌడ్, రంగినేని కమలాకర్ రావు,ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సాయి కుమార్,చారకొండ మండల్ మాజీ కో ఆప్షన్ షేక్ సలీమ్, గండికోట రాజు, పొతేపల్లి కొండల్ యాదవ్, ప్రసాద్, యూత్ అధ్యక్షుడు జంగిలి యాదవ్, మాజీ ఉప సర్పంచ్ జగపతి, సిరాజ్,ప్రశాంత్ తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా సోమయ్య మృతదేహానికి పూలమాలని వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా. 25000. ఆర్థిక సహాయాన్ని సోమయ్య కుటుంబ సభ్యులకి అందజేశారు. సోమయ్య కుటుంబాన్నీ బీఆర్ఎస్ పార్టీ తరపున అన్ని విధాల ఆదుకుంటామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

# గణిత టాలెంట్ టెస్ట్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన జోషిత అనుకున్నా లక్ష్యాన్ని చేరాలి

**ఇష్టంగా చదువుతే దీనైనా సాధించవచ్చు**
**ఆవుల రాజేష్ యాదవ్ టి పి టి ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు**



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న అనిత శ్రీ, ప్రవీణ్ ల కుమార్తె ఎంపల్లి జోషిత సదిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ,మహారాష్ట్ర చెందిన పదిహేను వేల మంది విద్యార్థులు ప్రతిభ పరీక్షల్లో పాల్గొన్నారు . ఈ పరీక్షల్లో 80 మంది విద్యార్థులను సదిశ ఫౌండేషన్ ఖర్చులతో ఇంటర్మీడియట్ ఫ్రీగా చదివిస్తుంది. దీనిలో జోషిత అత్యంత ప్రతిభను కనబరిచి ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫ్రీ సీటు సాధించింది. తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. ప్రతిభను కనబరిచిన జోషిత ను తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ అభినందిస్తూ అనంతరం మాట్లాడుతూ.. తన తోటి స్నేహితులకు పాఠశాలకు తల్లిదండ్రులకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం పట్ల జోషిత ను అభినందించారు. ఇలాగే ఉన్నంతమైన విద్యను అభ్యసించి నీవు అనుకున్న లక్ష్యాన్నిచేరాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము. నీవు తల్లిదండ్రులకు ఉన్న ఊరికి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తేవాలని సూచించారు. అభినందించిన వారిలో ధర్మారం మండల అధ్యక్షులు కె.వి.ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ మూర్తి, సంఘం జిల్లా బాధ్యులు సమ్మయ్య, బాలరాజు, చంద్రమోహన్, ప్రవీణ్ చిన్ననాటి స్నేహితులు బోయినితిరుపతి కొమురయ్య వంశీ, లింగయ్య లింగమూర్తి ఎస్ఎన్ ,తిరుపతిగౌడ్,ముకుందం ,ఉపాధ్యాయులు హెచ్ఎం, తదితరులు అభినందించారు.

## మండల అధికారులకు సన్మానం



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** కమాన్పూర్ మండలానికి ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మహిళా అధికారులకు స్వాగత సన్మానం చేసి అభినందనలు తెలియజేసిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి. అర్హులైన పేద ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందేలా చూడాలని విన్నవిస్తూ అలాగే పేద ప్రజలకు సాయం అందించే దిశగా మావంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా మీకు అందిస్తామని బోనాల వెంకటస్వామి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మారుతీ, చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, గన్నెవరపు రవి, మట్ట మల్లేష్, గెల్లు లింగయ్య, కళ్లేపల్లి నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సోమయ్యకు ఘన నివాళులు

**ఆర్థిక సాయం అందజేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సోమయ్య మంగళవారం మృతి చెందాడు. దీంతో బుధవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, కల్వకుర్తి పురపాలక మాజీ చైర్మన్ ఎడమ సత్యం, వెల్దండ మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపి వెంకటయ్య గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, పోతేపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, వెల్దండ మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, మార్కెట్ మాజీ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్, తలకొండపల్లి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, వెల్దండ మండల టిఆర్ఎస్ నాయకులు జంగిలి ఆనంద్, కొండల్ యాదవ్, శ్రీను, అశోక్, ప్రభాకర్, యాదగిరి తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సోమయ్య మృతదేహానికి పూలమాలన్ని వేసి నివాళులర్పించారు. రూ .10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కల్వకుర్తి పురపాలక మాజీ చైర్మన్ ఎడమ సత్యం రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని సోమయ్య తల్లి కి అందజేశారు. సోమయ్య కుటుంబాన్నీ టిఆర్ఎస్ పార్టీ తరపున అన్ని విధాల ఆదుకుంటామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

## జర్నలిస్టు భౌతికకాయానికి నివాళులర్పించిన ఎస్సీ ఎస్టీ సభ్యులు గుమ్మ కొండ రాములు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం లింగారెడ్డి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ జర్నలిస్టు సోమయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్సీ, ఎస్టీ, మానిటరింగ్ విజిలెన్స్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు గ్రామానికి వెళ్లి బుధవారం సోమయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమయ్యతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని అందరితోపంచుకున్నారు. సోమయ్య తెలివైన వ్యక్తి అని అందరితో కలిసిమెలిసి ఉండేవాడని, ఆయన మృతి చెందడం ఎంతో బాధాకరమని కన్నీటి పర్యవంతమవుతున్న కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. సోమయ్య కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శ్రీహరి తదితరులు పల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో శివగాళ్ల రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది ఈ విషయం పడకల్ బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బిఆర్ఎస్ నాయకుల ద్వారా మృతువు కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అందజేశారు ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ గ్రామ నాయకులు జల్లెల రమేష్ చౌటి విజయ్ కుమార్ బూరిగాళ్ల నరసింహ జోగు బజారు శివగాళ్ల నరసింహ గంజాయి మహేష్ చౌటి భాషయ్య వెంకటయ్య నరసింహ గంజాయి కుమార్ శివగాళ్ల మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఖనిలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం



**అగ్ని ధార న్యూస్,( రామగుండం)** దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఉగ్రవాద దాడులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. నిరసనగా బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ భద్రతపై ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఎన్ ఎస్ యు ఐ పెద్దపల్లి జిల్లా సెక్రటరీ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్,నాయకులు కాల్వ లింగస్వామి,దీటి బాలరాజు,తిప్పారపు శ్రీనివాస్,ఎండీ.ముస్తఫా,గట్ల రమేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణి



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దపల్లి విద్యార్థులకు సీనియర్ లయన్ క్లబ్ డైరెక్టర్ లయన్ రాజ్ కుమార్ అగర్వాల్ వారి తండ్రి స్వర్గీయ సీతారామ్ అగర్వాల్ జ్ఞపకార్థం 10,000 రూపాయల విలువ గల 50 స్కూల్ బ్యాగులను అందించారు.ఈ సందర్బంగా రాజ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగ్స్ పంపిణి చేయడమే కాకుండా పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ. దానగుణం కలవారు నిజమైన ధనవంతులన్నారు. లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి పాఠశాలలో పేద పిల్లలకు స్కూల్ బ్యాగులు ఉచితంగా అందించడం అభినందనీయమ్మన్నారు.ఈ కార్యక్రమంలో బోడకుంట రాంకిషన్ సెక్రెటరి లయన్ మీసాల సత్యనారాయణ, ఇమిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ వేల్పుల రమేశ్, మైక్రో క్యాబినేట్ మెంబెర్ లయన్ బెల్లంకొండ జైపాల్ రెడ్డి, లయన్ రేకులపల్లి శశాంక, సీనియర్ సభ్యులు లయన్ కావేటి రాజగోపాల్, ఉపాధ్యక్షులు లయన్ జక్కుల సాయిలు లయన్ వైద హరిప్రసాద్, లయన్ వనపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం





**దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు**
**కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి),** ఆమనగల్లు పట్టణంలోని సింగల్ విండో ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ ఆవరణలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ,వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా సింగల్ విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, పిఎసిఎస్ పాలకవర్గంతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రతిరోజు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని రైతులెవరు ఆందోళన చెందవద్దని అన్నారు. రైతన్నలకు మద్దతు ధర ఇచ్చేందుకే సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ధాన్యం తూకం వేసిన అనంతరం డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని తెలిపారు. రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని కోరారు. పకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటామని. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అబద్ధపు మాటలను రైతులు నమ్మవద్దని ఎమ్మెల్యే సూచించారు. వరి ధాన్యం క్వింటాలుకు మద్దతు ధర రూ, 2369, గా ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. సన్న రకం వరి దాన్యం క్వింటాలుకు రైతులకు ప్రోత్సాహకంగా రూ. 500 బోనస్ రైతుల ఖాతాలో బోనస్ జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు మద్దతు ధర కల్పనకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని రైతులు దర్జాగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి అమ్ముకోవచ్చని సూచించారు. డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సింగల్ విండోల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి తక్షణం మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైతులను మోసగిస్తే ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని వెంకటేష్ గుప్తా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, బెల్లి వెంకటయ్య, చేగురు వెంకటయ్య, శ్రీ పాల్, సేవ్య నాయక్, ధోల్యా నాయక్, జంగమ్మ ఎనుముల రమేష్, మార్కెట్ కమిటీ సభ్యులు వి శ్రీశైలం, సంపత్ కుమార్, కండె పాండురంగయ్య, అంజయ్య, జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్, గుర్రం కేశవులు, కాలే మల్లయ్య, మామయ్య, బాబా, విజయ్, చలి చీమల సతీష్, కిరణ్, అప్పం శ్రీను, రూపం వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి పి. శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ సింగల్ విండో సీఈఓ దేవేందర్, సిబ్బంది అల్లాజి, పద్మాకర్ రెడ్డి, సురేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోరాటం ఉధృతం చేయాలి

**తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం.**
**నేడు పెద్దపల్లిలో బీసీ సంక్షేమ సంఘం ధర్నా.**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి,నవంబర్ 12** తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు,బీసీల హక్కులు మరియు 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి పెద్దపల్లి జిల్లాలో నూతన కార్యవర్గ నియామకం జరిగింది.పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జిల్లా మండల స్థాయిలకు నూతన కార్యవర్గ నియామక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గానికి పలు మండలాలకు నూతన నాయకులను నియమించారు.జిల్లా ఉపాధ్యక్షులుగా గుర్రాల వీరేశం,జిల్లా సహాయ కార్యదర్శులుగా వంగ రవీందర్, కొమ్ము కరుణాకర్ దండే వెంకటేశ్వర్లు,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చర్లపల్లి రాజు గౌడ,ధర్మారం మండల ప్రధాన కార్యదర్శి మూల మల్లేశం గౌడ్,ఓదెల మండల ప్రధాన కార్యదర్శి రాపోలు హనుమంతరావును నియమించారు.ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై,పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్,జిల్లా ఉపాధ్యక్షులు దాసరి కొమురయ్య యాదవ్,జిల్లా సలహాదారులు డాక్టర్ మంద భాస్కర్ యాదవ్ లతో కలిసి నూతనంగా నియమితులైన నాయకులకు నియామక పత్రాలను అందజేశారు.అనంతరం మాట్లాడుతూ బీసీల ఐక్యతతోనే హక్కులు సాధించుకోగలమని ఉద్ఘాటించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల లక్ష్యం మేరకు సంఘం పోరాటం చేస్తుందని,రాబోవు రోజుల్లో బీసీ సంఘం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.రిజర్వేషన్ల డిమాండ్ సాధనలో భాగంగా నవంబర్ 13న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి బీసీ నాయకులు కార్యకర్తలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థకు ట్రాక్టర్ అందజేసిన యుబిఐ బ్యాంక్



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి) జె. అరుణ శ్రీ వినతి మేరకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు రామగుండం నగర పాలక సంస్థకు రూ 9.40 లక్షల విలువ చేసే స్వరాజ్ ట్రాక్టర్ ను ట్రాలీ తోసహా బహుకరించారు . పెద్దపల్లి లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి హెచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ హాజరై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి జి ఎం అపర్ణారెడ్డి చేతులమీదుగా ట్రాక్టర్ తాళాలు స్వీకరించారు. సదరు ట్రాక్టర్ రామగుండం నగరపాలక,సంస్థకార్యాలయానికి చేరుకుంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ట్రాక్టర్ ను అందజేసినందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులకు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ కృతజ్ఞతలు తెలిపారు. నగర పాలక సంస్థ పారిశుద్ధ్య అవసరాలకు ఈ ట్రాక్టర్ ను ఉపయోగించుకుంటామని ఆమె తెలిపారు.

## పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ మండలంలోనీ శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ మరియు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పేదింటి కలలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరా మహిళలు పంపించేస్తామని లబ్ది దారులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, గుర్రం కేశవులు అంజయ్య గుప్తా, అజీమ్, జగన్, మెకానిక్ బాబా, కృష్ణ నాయక్, శ్రీశైలం, శ్రీకాంత్, కొండల్ రెడ్డి,

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి :

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**



**అగ్ని ధార న్యూస్,(రామగుండం):** ఢిల్లీలోని ఎర్రకోటలో బాంబు పేలుడు ఘటనకు కారకులైన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో సోమవారం సంభవించిన బాంబు పేలుడు ఘటనలో మృతి చెందిన 12 మందికి సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ఎర్రకోట సమీపంలో ఉన్న వ్యాపార దుకాణాలన్నీ ధ్వంసమయ్యాయని, తీవ్ర నష్టం వాటిల్లిందని,. మృతి చెందిన, గాయపడిన ఒక్కొక్క కుటుంబానికి రూ. కోటి ఇవ్వాలని కోరారు. సంఘటనలో నష్ట పోయిన షాపు యజమానులు, వ్యాపార సంస్థలకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. బాంబు పేలుడు ఘటనకు కారకులైన ఉగ్రవాదులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పట్టుకొని కులం మతం అనే బేధం లేకుండా ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు

## అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఈర్ల స్వరూప సురేందర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే విజయరమణ రావు**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప సురేందర్ కుమారుడు విశ్వతేజ్ బుధవారం రోజున మరణించగా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి విశ్వతేజ్ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఈర్ల స్వరూప సురేందర్ ను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపి, ఈర్ల స్వరూప సురేందర్ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్న అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే జిడికె 11వ ఇంక్లైన్ లో ప్రమాదం...

**- ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం.**

**- ప్రమాదం లో గాయపడిన వారిని పరామర్శిస్తున్న ఏఐటియుసి నాయకులు**





**అగ్నిధార గోదావరిఖని టౌన్ నవంబర్: 12** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో బుధవారం రెండో షిఫ్ట్ లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు గనిలో ప్రమాదం జరిగి తీవ్రంగా గాయపడ్డారని, గాయ పడిన కార్మికుల ను గని యాజమాన్యం గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో చికిత్స కోసం చేర్పించారు. ఈ ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే ఏఐటియుసి బ్రాంచి నాయకులు ఏరియా హాస్పిటల్ కు వెళ్లి వారిని పరామర్శించారు. ఇద్దరు కార్మికుల కు తీవ్ర గాయాలయ్యాయని వారిని రెఫరల్ హాస్పిటల్ కు పంపగా, ఇంకో కార్మికుడు హాస్పిటల్ లో వైద్యం తీసుకుంటున్నారని, ఈరోజు జరిగిన ప్రమాదం గని యాజమాన్యం అర్జీ వన్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే నని, వారు చేస్తున్న పని స్థలం లో సంబంధించిన టెక్నిషియన్స్, మైనింగ్ స్టాఫ్ లేరని ఆరెల్లి పోషం ఆరోపించారు. ఇట్టి ప్రమాదానికి కారకులైన వారిపై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి పై ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణ పై లేదని, దీని వల్ల కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు.

## తండ్రిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకు.

**-ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్.**

**జగిత్యాల :** కన్న కొడుకు వృద్ధుడు అయిన తండ్రిని ఇంట్లోంచి గెంటి వేయగా ఆ తండ్రి మంగళవారం సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. జిల్లా కేంద్రానికి చెందిన పూరంశెట్టి ఆంజనేయులు (70) అనే వృద్ధ తండ్రిని వెంటనే ఆ కొడుకు ఇంటికి హరి అశోక్ కుమార్ తీసుకొని పోగా ఆ కొడుకు ఇంటికి తాళం వేసి తన అత్త గారింటికి కరీంనగర్ వెళ్లి నట్లు చుట్టు ప్రక్కల వారు చెప్పారు. మరుసటి రోజు బుధవారం ఆ కొడుకు వచ్చిన విషయం తెలిసిన హరి అశోక్ కుమార్ తమ సీనియర్ సిటిజెన్స్ కమిటీ ప్రతినిధులను వెంటేసుకొని ఆ కొడుకు ఇంటికి వెళ్లగా తలుపులు తీయక పోవడం తో ఆ కొడుకు ఇంటిముందు ఆ తండ్రి తో ధర్నా చేశారు. దీంతో ఆ కొడుకు తలుపులు తీసి తన భార్య ప్రేరణ తో ఇంటి నుంచి తండ్రి ని వెళ్ళగొట్టినట్లు చెప్పి క్షమించమన్నారు. ఆ కోడలుకు, కొడుకు కు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేయడం తో వారు చుట్టు ప్రక్కల వారిముందు అసోసియేషన్ కు ఒప్పంద పత్రం రాసిచ్చి తండ్రిని ఇంట్లోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు గౌరి శెట్టి విశ్వ నాథం, పి. సీ. హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, పూసల అశోక్ రావు, ఎం. డి. యాకోబ్,, వెల్మల ప్రకాష్ రావు, బొబ్బటి కరుణ, రాధ తదితరులు పాల్గొన్నారు.

## యువత సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతుంది

**ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్ :** యువత సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఉన్నతస్థానానికి చేరుకోవాలనే లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా కష్టపడాలని యువతకు సలహా ఇచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. యువత సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని పిలుపుని చ్చారు. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే వారికే ఉజ్జల భవిష్యతు ఉంటుందని వివరించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కొత్త విధానం తీసుకొచ్చామని, అంకుర పరిశ్రమలు వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలని, స్టార్టప్‌లకు సాయం చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోందని, ఇతర దేశాల్లో అవకాశాల కోసం చూడవద్దని కోరారు. ఇతర దేశాలు భారత్‌పై ఆధారపడే స్థితికి మనం ఎదగాలన్నారు.

## కార్మిక,కర్షక ఆశాజ్యోతి సి. ప్రభాకర్ ఆశయాలను కొనసాగిద్దాం

**సిపిఐ జిల్లా కార్యదర్శి విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాములు**

**కోరుట్ల :** నిరంతనం కార్మికుల,కర్షకుల పేద,బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం ఉద్యమించిన పోరాట యోధుడు సి. ప్రభాకర్ ఆశయ సాధన కొనసాగిద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు అన్నారు .బుధవారం పట్టణంలోని సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయం ఆధ్వర్యంలో ప్రభాకర్ 82వ జయంతిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పలువురు నివాళులర్పించారు.అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ రైతు కూలీల సమస్యల కోసం హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. బీడీ కార్మికుల సంక్షేమం కోసం చట్టాలు అమలు చేయుట కోసం పల్లె నుండి ఢిల్లీ వరకు అనేక ఉద్యమం పోరాటాలు నిర్వహించిన ఘనత సి. ప్రభాకర్ కి దక్కుతుందన్నారు. బీడీ కార్మికులకు ఇండ్ల స్థలాలు కూలి పెంపు బోనాసు కరువు,భత్యం, ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ చట్టాలు, అమలు జరిగాయి అంటే పోరాట ఫలితం గానే ఈరోజు కార్మికులు అనుభవిస్తున్నారన్నారు. ఆయన లేని లోటు ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీకి కార్మిక రంగానికి తీరని ఆయన మన ముందుంచిన ఆశయాలను నెరవేర్చుదామని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయం అధ్యక్షులు రాస భూమయ్య, రాచకొం డ పెద్ద దేవయ్య, సిపిఐ నేతలు ఎద్దండి భూమయ్య, ఎండి ముక్రం, మునుగోరి హను మంతు, ఎండి అక్రమ్, ఉస్మాన్, వెన్న మహేష్, కిరణ్, ఎండి సమీర్, పాతర్ల విజయ్, మేకల రాజం, గోపం లక్ష్మీనారాయణ, అందే వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# చిన్నంబావి మండలంలోని పలు గ్రామాలలో కలెక్టర్ పర్యటన





**మొక్కజొన్న పంట కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి**

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**చిన్నంబావి మండల తాసిల్దార్ కే శ్రీనివాస్**

**చిన్నంబావి మండల ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్**

**సింగల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి**

**అగ్ని ధార న్యూస్ చిన్నంబావి మండలం** చిన్నంబావి మండల కేంద్రంలో మార్కెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మండలంలో ఎన్ని ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని వ్యవసాయ అధికారులను ఆరా తీయగా 9500 ఎకరాల్లో సాగు చేసినట్లు బదులిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పలువురు రైతులు మాట్లాడుతూ తమకు మొక్కజొన్న పంటను విక్రయించేందుకు చిన్నంబావిలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం దూరం అయిందని, అయ్యవారిపల్లి లో మరో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు విన్నవించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ రైతుల విజ్ఞప్తి ని సంబంధిత మార్కెడ్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైతే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు. మండల కేంద్రంలోని వెలుగొండ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏఐ ద్వారా బోధన చేసేందుకు తరగతి గదుల్లో సరిపడు కంప్యూటర్లతో పాటు, అంతరాయం లేని ఇంటర్నెట్ సౌకర్యం కూడా కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలో పీఎం శ్రీ కింద చేపడుతున్న కార్యక్రమాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా పాఠశాలలో ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా చిన్నమారూర్ గ్రామానికి చెందిన 10 మంది రైతులు రెవెన్యూ రికార్డుల్లో భూమి తమ పేరిట ఎక్కలేదని భూ భారతి రెవెన్యూ సదస్సు లో అర్జీ పెట్టుకున్నారు. 201 సర్వేనెంబర్ లో 7 ఎకరాల 26 గుంటల భూమికి సంబంధించి వారు పెట్టుకున్న అర్జీకి సంబంధించి కలెక్టర్ బుధవారం క్షేత్ర స్థాయికి వెళ్లి విచారణ చేశారు. అర్జీదారుల సమస్యపై రికార్డులను పరిశీలన చేసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ కే శ్రీనివాస్, ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్, ఎంపీఓ రామస్వామి, మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు






**రామగుండం పోలీస్ కమిషనర్**

**అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్.**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి భరోసా కల్పించాలని రామగుండం పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ నస్పూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది తో మాట్లాడి వారి విధులు, పనితీరు, సమస్లు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధి గ్రామాలలో జరిగే నేరాల గురించి, సమస్యల గురించి ప్రజల జీవన విధానం గురించి, ఇక్కడ పరిస్థితిల గురించి, ముఖ్యమైన ప్రాజెక్టు లు గురించి అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ,డిసిలు, మిస్సింగ్, ప్రాపర్టీ నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలి గ్రామాలను, కాలనీ లను సందర్శించి ప్రజలతో మమేకమై ప్రజల లో నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి సమస్య వినాల్సిన బాధ్యత ఉంది అని సీపీ అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రోడ్ సేఫ్టీ కమిటీ లు ఏర్పాటు చేయాలి అన్ని శాఖల సమన్వయంతో బ్లాక్ స్పాట్లకు గుర్తింపు ఆ ప్రాంతాల్లో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ నెల 15 వ తేదీన జరిగే లోక్ అదాలత్ లో రాజీ పడదగిన కేసులు రాజి పడేవిధంగా ఇరువర్గాల వారితో మాట్లాడి రాజీ మార్గం రాజ మార్గం అని సూచించాలని తెలిపారు.తనిఖీల అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., ఏసీపీ ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్.ఐ ఉపేందర్ పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు**

**నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు చర్యలు**

**ఆసక్తి గల విద్యార్థులకు హైదరాబాదులోని టీ వర్క్స్ సందర్శనకు ఏర్పాట్లు.**

**మంథని జూనియర్ కళాశాలలో 44 లక్షలతో సింథటిక్ టెన్నిస్ కోర్టు.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి నవంబర్-12:** నూతన ఆవిష్కరణ లకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.బుధవారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథని డ్రీమ్ స్టార్ట్ కార్యాలయంలో టీ వర్క్స్ ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు ఆధునిక సాంకేతిక సంబంధించిన మైండ్ సెట్ మేకర్ పుస్తకాన్ని ఆవిష్కరించి,ఇంగ్లీష్ టు తెలుగు పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు.

**మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...**

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు మంచి కలలు కని, వాటిని సాధించేందుకు కార్యాచరణ ప్రారంభించాలని మంత్రి సూచించారు. పిల్లల ఆలోచనలను పదును పెట్టేందుకు డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ కృషి చేస్తుందని అన్నారు.మంథని లోని యువకులు నూతనంగా తయారు చేసిన వ్యవసాయ పవర్ ఫిడర్, ఆధునిక హెల్మెట్ తయారి వంటి ఆవిష్కరణలు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు మంథని లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న నైపుణ్యం వెలికి తీయడానికి ప్రభుత్వం పూర్తి తోడ్పాటు




అందిస్తుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 20 పాఠశాలల్లో డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ కార్యక్రమాలలో ఆసక్తిగా పాల్గొంటున్న విద్యార్థులకు హైదరాబాద్ లోనే టీ వర్క్ సందర్శనకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. అనంతరం మంథని పట్టణంలోని పోచమ్మ వాడలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. రైతులకు తూకంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామని, 48 గంటలో బ్యాంకు ఖాతాలలో ధాన్యం డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. అంతకంటే ముందు మంథని



జూనియర్ కళాశాలల ఆవరణలో 44 లక్షలతో నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టును మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సీఈఓ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోజుకు మూడు గంటలే నిద్రపోతున్న ది ప్యారడైజ్ టీమ్.. వారి కష్టాన్ని చూసి ఫ్యాన్స్ ఫిదా



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి రా రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామాతో బ్లాక్‌బస్టర్ అందించిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌లో నాని చెప్పిన పంచ్ డైలాగులు సోషల్ మీడియాలో దుమారం రేపాయి. సాధారణంగా ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా పేరున్న నాని ఇలాంటి మాస్ యాక్షన్ రోల్‌లో కనిపించడం అభిమానుల్లోనే కాకుండా ఇండస్ట్రీ వర్గాల్లోనూ ఆసక్తిని పెంచింది. చిత్రబృందం 2026 మార్చి 26న 'ది ప్యారడైజ్'ను గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తోంది. అయితే, ఇటీవల షెడ్యూల్ ఆలస్యం, కార్మికుల సమ్మె వంటి కారణాలతో షూటింగ్ కొంత మందగించింది. అయినప్పటికీ డెడ్‌లైన్‌ను అందుకోవడానికి యూనిట్ నిద్రహారాలు మానేసి తీవ్రంగా కష్టపడుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ శివారులోని ముచ్చింతల్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు చిత్రీకరిస్తున్నారు. సెట్లో నాని, శ్రీకాంత్ ఓదెలతో పాటు మొత్తం టీమ్ రోజుకు కేవలం మూడు గంటలే నిద్రపోతూ, మిగతా సమయాన్ని షూటింగ్‌కి కేటాయిస్తున్నారని సమాచారం. ఈ డెడికేషన్ చూసిన సినీ అభిమానులు "డెడ్‌లైన్ కోసం ఇంతలా కష్టపడుతున్నారా?" అని ఆశ్చర్యపోతున్నారు. సోషల్ మీడియాలో నాని పట్ల ప్రశంసల వర్షం కురుస్తోంది. ఓటీటీ రైట్స్ విషయానికి వస్తే షూటింగ్ పూర్తికాకముందే భారీ రేటుకు అమ్ముడైన ప్రాజెక్ట్ ఇదేనని ఇండస్ట్రీ టాక్. ఒక ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ ముందుగానే భారీ మొత్తాన్ని చెల్లించి రిలీజ్ షెడ్యూల్ కూడా ఫిక్స్ చేసిందట. 'ది ప్యారడైజ్' గ్లింప్స్‌లో నాని పవర్‌ఫుల్ డైలాగులు, అదిరిపోయే బీజీఎం, స్టైలిష్ ప్రెజెంటేషన్ సినిమాపై హైప్‌ను మరింత పెంచాయి. ఇక ఈ సినిమాలో విలన్ పాత్రలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు నటిస్తున్నారు. చాలా రోజుల తర్వాత విలన్ రోల్‌లో కనిపించబోతున్న ఆయన ప్రెజెన్స్ సినిమా రేంజ్‌ను మరోస్థాయికి తీసుకెళ్తుందని ఫ్యాన్స్ అంటున్నారు. గతంలో 'బుజ్జిగాడు', 'కన్నప్ప' చిత్రాల్లో కీలక పాత్రలు చేసిన మోహన్ బాబు, ఇప్పుడు నానితో తలపడబోతున్నారు. ఈ పాత్ర కోసం ఆయన ప్రత్యేక శిక్షణ తీసుకుని ఫిట్‌గా మారినట్లు తెలుస్తోంది.




## సుమ తనయుడి కొత్త సినిమా.. 'మౌగ్లీ' టీజర్ విడుదల

టాలీవుడ్ స్టార్ యాంకర్ సుమ కనకాల తనయుడు, యువ నటుడు రోషన్ కనకాల హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మౌగ్లీ 2025' ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ విన్నర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపాడు. ఈ సినిమాలో రోషన్ సరసన సాక్షి సాగర్ మదోల్కర్ నటిస్తున్నారు. వైవా హర్ష ముఖ్య పాత్రలో కనిపించనున్నాడు. కాలా భైరవ సంగీతం అందిస్తున్నాడు.

## మా మూవీలో విలన్ ఎవరో ఊహించలేరు: అల్లరి నరేశ్

"నేనిప్పటివరకు చాలా జానర్స్ చేశాను. కానీ '12ఏ రైల్వే కాలనీ' లాంటి థ్రిల్లర్స్ చేయలేదు. ఈ సినిమా చూసి రెండు మూడు చోట్ల జర్క్ అవుతారు. మా మూవీలో విలన్ ఎవరు? అని ఊహించలేరు" అని 'అల్లరి' నరేశ్ చెప్పారు. 'పొలిమేర, ?పొలిమేర 2' చిత్రాల ఫేమ్ డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందించి, షో రన్నర్‌గా వ్యవహరించారు. నాని కాసరగడ్డ దర్శకత్వంలో 'అల్లరి' నరేశ్, కామాక్షీ భాస్కర్ల జోడీగా నటించారు. పవన్‌కుమార్ సమర్పణలో శ్రీనివాసా చిట్టూరి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 21న రిలీజ్ కానుంది. ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నాని మాట్లాడుతూ%-% "నవంబర్ 21 తర్వాత నాని అనే నా పేరు గట్టిగా వినిపిస్తుందని బలంగా నమ్ముతున్నాను" అని చెప్పారు. "ఈ సినిమా తర్వాత నన్ను ఆరాధన అని పిలుస్తారనే నమ్మకం ఉంది" అన్నారు కామాక్షి. "సస్పెన్స్ థ్రిల్లర్స్‌ని ఎంజాయ్ చేసేవారికి మా సినిమా ఓ మంచి ట్రీట్" అని అనిల్ విశ్వనాథ్ చెప్పారు.



## నా వల్ల కాదన్నా వినలేదు..



గత కొద్ది రోజుల నుంచి సినిమాల్లో బూతు కంటెంట్ మరీ ఎక్కువైపోతుంది. హీరో, హీరోయిన్ల మధ్య ఇంటిమేట్ సీన్స్ ఉండటం వల్ల ఫ్యామిలీ చిత్రాలు తగ్గిపోయాయి. అలాగే చాలామంది కుటుంబంతో కలిసి చూసేందుకు ఇబ్బంది పడుతున్నారు. అలాగే అలాంటి సీన్స్ చేయడానికి మాకూడా ఇబ్బందిగానే ఉందంటూ ఓ నటి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆమె మరెవరో కాదు మంగళవారం, తండేల్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న దివ్య పిళ్లై. ఈ మలయాళీ ముద్దుగుమ్మ ఎన్నో సినిమాల్లో గ్లామర్ రోల్స్‌లో నటించి ప్రశంసలు, విమర్శలు పొందింది. తాజాగా, ఇంటర్వ్యూలో పాల్గొన్న దివ్య తన తొలి సినిమాపై షాకింగ్ కామెంట్స్ చేసింది."నేను 'కళాపురుష్' అనే మలయాళం సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్‌లో నటించా. దర్శకుడు ఈ సీన్ గురించి వివరించిప్పుడు ఒప్పుకోలేదు. చుట్టూ జనం ఉండగా.. కెమెరాలలో రికార్డ్ అవుతుండగా నా వల్ల కాదని చెప్పేశాను. కోపం, బాధ ఇలా ఏ ఎమోషన్ అయినా చేస్తాను కానీ ఇంటిమేట్ సీన్స్‌లో చేయడం నా వల్ల కాదని చెప్పాను. అయినా వినలేదు.. డైరెక్టర్ చెప్పింది చేయాలని అన్నారు. కానీ ఆ తర్వాత నేను కూడా ఆలోచించా.. ఇలాంటి సీన్స్‌లో చేస్తే ప్రజలు నా గురించి, నా వ్యక్తిత్వం గురించి ఏమనుకుంటారో అనుకున్నా. కానీ టొవినో థామస్ కోసం షూటింగ్ పూర్తి చేశా. 80 కేజీల బరువు ఉన్న నటుడు నాపై పడుకుని ఉన్నప్పుడు కెమెరా పొజిషన్‌కు తగినట్లుగా ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వాలి. కెమెరా ఉన్నంతసేపు అతడి కింద నలిగిపోవాల్సిందే. ఆ సమయంలో ముద్దును కూడా ఎంజాయ్ చేయలేం. లిప్‌లాక్, ఇంటిమేట్ సీన్స్‌లో నటించేటప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా ఆ ఫీలింగ్ ఫేస్‌లో చూపించకూడదు. సహ నటుడు ఏం చేసినా కట్ చెప్పే వరకు భరిస్తూ ఉండాల్సిందే" అని చెప్పుకొచ్చింది. ప్రజెంట్ ఈ కామెంట్స్ గురించి తెలుసుకున్న వారంతా ఆశ్చర్యపోతున్నారు.

## భావోద్వేగాలు.. జీవిత సత్యాలు



విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రియలిస్టిక్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిన మూవీ 'రోలుగుంట సూరి'. అనిల్ కుమార్ పల్లా దర్శకత్వంలో నాగార్జున పల్లా, ఆధ్యారెడ్డి, భావన నీలప్ హీరో, హీరోయిన్లుగా నటించారు. తపస్వీ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై సౌమ్య చాందిని పల్లా నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ తెలుగు ఫిలిం ఛాంబర్‌లో ప్రీ రిలీజ్ కార్యకమాన్ని నిర్వహించింది. దర్శకుడు అనిల్ కుమార్ పల్లా మాట్లాడుతూ, 'ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ మా సినిమాపై ప్రశంసలు కురిపించారు. రియలిస్టిక్ విలేజ్ బ్యాక్ గ్రౌండ్‌లో సినిమాను అద్భుతంగా చేశారని అభినందించడం మా చిత్ర యూనిట్‌కు కొత్త ఎనర్జీ వచ్చింది. మ్యూజిక్ పై కూడా ఆయన ప్రశంసలు కురిపించారు. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ లాంచ్ చేసిన మా సినిమాలోని పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. 'ఖుషి' డైరెక్టర్ శివ నిర్వాణ మా సినిమా టీమ్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రేక్షకులకు ఈ సినిమా కంటెంట్ ప్రేక్షకులకు బాగా నచ్చుతుందని భరోసా ఇచ్చారు. హీరో నాగార్జున పల్లా అథ్లెటిక్స్‌లో నేషనల్ గోల్డ్ మెడలిస్ట్. యాక్టింగ్ టాలెంట్‌తో ప్రేక్షకుల్ని కచ్చితంగా అలరిస్తాడు' అని తెలిపారు. 'నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు. ఇదే టీంతో మరో ప్రాజెక్టు చేయడానికి సిద్ధమవ్వడం చాలా సంతోషంగా ఉంది' అని హీరో నాగార్జున పల్లా చెప్పారు. నిర్మాత సౌమ్య చాందిని పల్లా మాట్లాడుతూ, 'ఇదొక రియలిస్టిక్ విలేజ్ డ్రామా. భావోద్వేగాలతో, జీవిత సత్యాలతో మిళితమైంది. సినిమా బాగా వచ్చింది' అని అన్నారు.

## 'మాయాబజార్', 'పాతాళ భైరవి' కెమెరానే 'కాంతా' కోసం వాడాం: దగ్గుబాటి రానా



దుల్కర్ సల్మాన్, సముద్రఖని, దగ్గుబాటి రానా, భాగ్యశ్రీ భోర్సే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం కాంతా. ఈ సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది చిత్రయూనిట్. అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు. నటుడు రానా దగ్గుబాటి. కాంతా సినిమా రెట్రో స్టైల్లో వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా సాంకేతిక అంశాలపై మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచిన పాత క్లాసిక్ సినిమాలకు ఉపయోగించిన కెమెరానే 'కాంతా' చిత్రీకరణకు వాడినట్లు రానా తెలిపారు. 'కాంతా' కోసం ఉపయోగించిన కెమెరాకు గొప్ప చరిత్ర ఉంది. అది కేవలం పాత కెమెరా కాదు, తెలుగు సినిమా గర్వించదగిన క్లాసిక్స్ అయిన 'మాయాబజార్', 'పాతాళ భైరవి' వంటి గొప్ప చిత్రాల చిత్రీకరణకు ఉపయోగించిన మిచెల్ కెమెరా. ఈ కెమెరానే కాంతా కోసం వాడాం అంటూ రానా చెప్పుకోచ్చాడు. అంతేగాకుండా ఈ సినిమాలో వాడిన ప్రతి కారు కూడా దుల్కర్ చాలా దగ్గరుండి సెలెక్ట్ చేశాడు. కొత్త కారు తీసుకువస్తే.. ఆ ఇయర్‌లో ఆ మోడల్ విడుదల కాలేదంటూ వాదించేవాడంటూ రానా తెలిపాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com